

# మనం

చిత్తూరు | తిరుపతి

6 పేజీలు

మంగళవారం 1, జూలై 2025




# అలుపెరగని యోధుడు ముఖ్యమంత్రి చంద్రబాబు..

**75 ఏళ్ల వయస్సులో రాష్ట్ర ప్రజల కోసం శ్రమిస్తున్న శ్రామికుడు ముఖ్యమంత్రి చంద్రబాబు..**

**తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తి..**

**తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి**



తిరుపతి రూరల్, జూన్ 30 (మనం న్యూస్) చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ సమావేశం సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి మన మంచి ప్రభుత్వం కార్యక్రమం పై చర్చించారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని టీడీపీ మండలాధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, గ్రామ కమిటీ సభ్యులు కార్యకర్తలు,టిడిపి అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నానితో కలసి తుడా చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో దివాకర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 100% స్ట్రైక్ రేటుతో గెలుపొంది చంద్రగిరి గడ్డ టిడిపి అడ్డా అని నిరూపిస్తామని తెలియజేసారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో చేయలేని అనేక పనులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే పూర్తి చేసి చూపించామని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో దూర దృష్టితో రాష్ట్ర భవిష్యత్తు కోసం, ప్రజల బాగోగుల కోసం 75 ఏళ్ల వయసులో రోజులో కేవలం 5 గంటలు నిద్రపోతూ 19 గంటలు పనిచేస్తున్నారని కొనియడారు.యువ నాయకులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతి రెండు నెలలకు రాష్ట్రానికి ఒక పరిశ్రమను తీసుకువస్తూ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. మన తిరుపతి జిల్లాలోని శ్రీ సిటీలో లోకేష్ ఆధ్వర్యంలో 20వేల కోట్లతో ఎల్జీ కంపెనీని ప్రారంభించి ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మంది యువతకు ఉపాధి కల్పించారని గుర్తు చేశారు. చంద్రబాబును స్ఫూర్తిగా తీసుకున్న మన ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో వుంటూ నియోజకవర్గంలో పర్యటిస్తూ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. యాడాదిలోపే వేల కోట్లను నియోజకవర్గానికి తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే నాని అన్నకు కు దక్కుతుందన్నారు. నిత్యం నియోజకవర్గంలోని ప్రజల బాగోగుల గురించి ఆలోచించి ఎమ్మెల్యే మనకు దొరకడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే నిధులతో పాటు తుడా నిధులను నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చు చేస్తామని హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలో ప్రజల కోసం అమలు చేసిన అనేక పథకాలు అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాల అమలపై, అదేవిధంగా గత వైసిపి ప్రభుత్వం చేసిన అరాచకాలపై ఇంటింటికి ప్రచారం చేస్తున్నామని ఈ కార్యక్రమంలో ప్రతి టిడిపి నాయకులు కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# వృత్తి నైపుణ్య శ్రీవారి సేవకుల కొరకు ప్రత్యేక అప్లికేషన్

**టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి**



తిరుమల,జూన్ 30,మనం న్యూస్:వృత్తి నైపుణ్య శ్రీవారి సేవకుల కోసం నెల రోజుల్లో ప్రత్యేక అప్లికేషన్ రూపొందించనున్నట్లు టీటీడీ అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరి తెలియజేశారు.తిరుమలలోని అన్నమయ్య భవన్ లో సోమవారం వృత్తి నిపుణుల శ్రీవారి సేవపై జేఈవో వీరబ్రహ్మంతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వృత్తి నిపుణులను శ్రీవారి సేవ ద్వారా టీటీడీలో ముఖ్యమైన 10 విభాగాల్లో వారి సేవలను ఉపయోగించుకునేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.సాంకేతిక విభాగాల్లో కూడా సాంకేతిక నిపుణుల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించామని చెప్పారు. ప్రతి విభాగంలో అవసరాన్ని బట్టి శ్రీవారి సేవ ద్వారా వృత్తి నైపుణ్య సేవకుల సేవలను వినియోగించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.రాబోయే రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వృత్తి నిపుణుల సేవలను వినియోగించుకుని భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేలా కృషి చేయాలన్నారు.ముందుగా ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని ప్రవేశపెట్టి, తర్వాత పూర్తిస్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. త్వరలోనే దీనిపై నిర్దిష్ట విధానాన్ని రూపొందించి సుస్థిర వ్యవస్థగా మార్చేందుకు కృషి చేయాలని ఆయన సంబంధిత అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి.కుమార్, బర్డ్ డైరెక్టర్ డాక్టర్ జగదీష్, సీఈ సత్య నారాయణ, ఐటీ జీఎం శేషారెడ్డి, సీఏంఓ శ్రీమతి నర్మదా, డిప్యూటీ ఈవోలు లోకనాథం, రాజేంద్ర, డీఈవో వెంకట సునీలు, డైరెక్టర్ ఎస్ వి గోశాల శ్రీనివాసులు, హెచ్డిపిపి కార్యదర్శి రామ్ రఘునాథ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పాల్గొన్న ప్రదేశాలలో పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలి

**రేపటి మధ్యాహ్నం లోపల పనులన్నీ పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**ఏ ఎస్ ఎల్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ**





కుప్పం,జూన్30 మనం న్యూస్: కుప్పం నియోజకవర్గంము సంబంధించిముఖ్యమంత్రి పాల్గొన్న ప్రదేశాలలో పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కుప్పం నియోజకవర్గ పరిధిలోని, శాంతిపురం మండలంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూలై నెల 1 తేదీ, 2వ తేదీ పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో సోమవారం ఏ ఎస్ ఎల్ కార్యక్రమంలో పాల్గొన్న

జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లు, రూట్ మ్యాప్, సంబంధిత అంశాలపై అడ్వాన్స్ సెక్యూరిటీ లైసెనింగ్ (ఏఎస్-ఎల్)లో భాగంగా శాంతిపురం మండలంలో తుమ్మిశిపంచాయతీ దుంకుమానిపల్లెవద్ద హెలిప్యాడ్ ప్రాంతానికి వెళ్లి అక్కడ చేయాల్సిన ఏర్పాట్ల గురించిఅధికారు లకుసూచనలుచేశారు. కడపల్లెలోని ముఖ్యమంత్రి గారి నివాసం గట్టి భద్రత చర్యలు చేపట్టాలి. జూలై 2వ తేదీన శాంతిపురం మండలం తిమ్మరాజుపల్లె గ్రామం 28 ఇళ్లను ఇంటింటి పర్యటన లో ముఖ్యమంత్రి పాల్గొంటారు ఆర్ అండ్ బి, డిపిఓ ఆధ్వర్యంలో ప్రతిష్టమైన బారికేడ్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. శాంతిపురం మండలం తుమ్మిసిలోని ఏపి మోడెల్ స్కూల్ చేరుకుని పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమలలో పాల్గొని బహిరంగ సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. మంగళవారంమధ్యాహ్నం లోపల బహిరంగ సభ సుంద్రీకరణ పనులు పూర్తిచేయాలని, మంచి గాలి వెలుతురు ఉండేవిధంగా ఆహ్లాదంగా ఉండాలని తెలిపారు. కుప్పం ఏరియా ఆసుపత్రి చేరుకుని టాటా సంస్థ ద్వారా డిజిటల్ నెర్వ్ సెంటర్ నుముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. అక్కడ పటిష్టమైన భద్రత, వైద్య సేవలు ఉండాలని పేర్కొన్నారు. సీఎం ఓ కార్యాలయం నుండి అధికారులు ప్రతినిధులు, డీఎస్పీలు, జాయింట్ కలెక్టర్ జి .విద్యాధరి, డిపిఓ ప్రభాకర్, ఆర్డీవో శ్రీనివాసులు రాజు, అడిషనల్ ఎస్పీ నందకిషోర్, డీఎస్పీ రాజ్నాథ్, సాయినాథ్, ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, శాంతిపురం ఎమ్మార్వో, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరి నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం

**ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి తిరుపతి రూరల్ టిడిపి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి,**





తిరుపతి రూరల్, జూన్ 30 (మనం న్యూస్) కూటమి ప్రభుత్వంలో సుపరిపాలనుకు తొలి అడుగు ... ఇంటి ఇంటికి మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమానికి నియోజక వర్గంలోనీ ఆరు మండలాల అధ్యక్షులు , క్లస్టర్, బూతు ఇన్చార్జులు, కార్యకర్తలు. కూటమి ప్రభుత్వ పాలనలో సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధిని .... గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో చేసిన అరాచకాలు,దౌర్జన్యాలు ప్రజలకు వివరించాలి. ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త విధిగా తీసుకోవాలి. కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సరకాలంలో ఎమ్మెల్యే పులివర్తి నాని గారు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు : నియోజకవర్గ టిడిపి మండల అధ్యక్షులు.నియోజకవర్గస్థాయి వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ, క్లస్టర్ , బూతు ఇన్చార్జులు పార్టీ కార్యక్రమాలు బాధ్యతగా నిర్వహించాలి. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేను మీ కుటుంబసభ్యుడిని ... ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటా.నియోజకవర్గ వ్యాప్తంగా 934 అభివృద్ధి పనులను 651 కోట్లు రూపాయలతో చేపట్టాం.అభివృద్ధి అంటే బెంచీలు వేయడం.... అక్రమ సంపాదనతో ఓటర్లకు తాయిలాలు ఇవ్వడం కాదు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలు దాదాపు పూర్తయింది. ముఖ్యమంత్రి ఆదేశానుసారం రేపునేల 2 వ తేదీ నుండి ఇంటింటికి మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నాం.గ్రామస్థాయిలో ప్రతి ఒక్క నాయకుడు సహకరించాలి.... అప్పుడే మన ఈ కార్యక్రమం విజయవంతమవుతుంది.కార్యకర్తలతో నేను మమేకమవుతా .... తెలిసో.. తెలియకో నేను పొరబాట్లు చేసి ఉంటే నన్ను మన్నించాలి. గ్రామస్థాయిలో గ్రూపు రాజకీయాలు మానేయాలి.... ప్రతి ఒక్క కార్యకర్త టిటిపి పార్టీకి పనిచేయాల్సిందే. మీ గ్రామాలలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను దాదాపు పూర్తి చేశా ఎమ్మెల్యే పులివర్తి నాని. డ్రైనేజీ వ్యవస్థను త్వరలో పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకుంటున్నాం. మామిడి రైతులను ఆదుకొనే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొంది.ఇకపై మామిడి రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా దీర్ఘకాలిక సమస్యలు గోవింద దామం , రోడ్ల వెడల్పు ను త్వరలో పూర్తి చేస్తాం. గత ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి సొంత పంచాయతీలో అండర్ డ్రైనేజీ పనులు సుమారు 13 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపాం....త్వరలో పూర్తి చేస్తాం. గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో రాష్ట్రాన్ని అస్తవ్యస్తము చేశారు.ముఖ్యంగా చంద్రగిరి నియోజకవర్గంలోని సహజ వనరులను ఎలా దోచుకున్నారో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు. కార్యకర్తలు అందరం కలసి కట్టుగా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చిన చంద్రగిరి ఎమ్మెల్యే ప్రవర్తి నాని. చంద్రగిరి నియోజకవర్గానికి 30 సంవత్సరాల తర్వాత టిడిపి అభ్యర్థి అయిన నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి చంద్రబాబు నాయుడు కి కానుకగా ఇచ్చారు. మీ కష్టసుఖాల్లో కుటుంబ సభ్యుడిగా తోడై ఉంటా... మీ రుణం తీర్చుకుంటా. ఈ కార్యక్రమంలో తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, తిరుపతి రూరల్ టిడిపి మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, దామా సాయి రాయల్, హరి రామ్ రెడ్డి, మునిరత్నం రెడ్డి, మోహన్ రెడ్డి పెరుమాళ్, చంద్రగిరి నియోజకవర్గ 6 మండలాల టిడిపి అధ్యక్షులు, టిడిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పరిమితికి మించి తీసుకెళ్తున్న స్కూల్ విద్యార్థుల

**ఐదు ఆటోల స్వాధీనం**



తిరుపతి, జూన్ 30,మనం న్యూస్:జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు విద్యార్థులను తరలిస్తున్న ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. అలిపిరి వద్ద భారతీయ విద్యా భవన్ పాఠశాల నందు స్కూల్ విద్యార్థులు తరలిస్తున్న ఆటోల డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మోటారు వాహన తనిఖీ అధికారులు శ్రీనివాసరావు , మోహన్ కుమార్ తెలియజేశారు. వాహనాలు అధికమైన వేగంతో వెళ్లరాదని మరియు పరిమితికి మించి విద్యార్థులను తీసుకు వెళ్లే ఆటోలపై తనిఖీలు ముమ్మరం చేస్తామని తెలియజేశారు.ముత్యాల రెడ్డి కూడలి వద్ద మోటార్ వాహన తనిఖీ అధికారి అతికానాజ్ స్కూల్ విద్యార్థులను తరలించే ఆటోలపై ఐదు కేసులు నమోదు చేయడం జరిగింది. వాహన సామర్థ్య ధ్రువీకరణ పత్రం మరియు అధిక పరిమితికి మించిన విద్యార్థులతో వెళ్లే వాహనాలపై వాహన తనిఖీ రసీదులు నమోదు చేయడం జరిగింది. తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలకు ఆటోలో పంపేటప్పుడు సురక్షిత అంశాలపై శ్రద్ధ వహించాలని అలాగే పాఠశాల యాజమాన్యం కూడా డ్రైవర్లకు తగు జాగ్రత్తలు సూచనలు ఇవ్వాలని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశించారు.



## పదవీ విరమణ పొందిన ఎంపీడీవో వెంకటేశ్వర్లు కు ఘన సన్మానం.

గుర్రంకొండ జూన్ 30 మనం న్యూస్:గుర్రంకొండ మండలంలో సమర్ధవంతం గా విధుల నిర్వర్తించి పదవీ విరమణ పొందిన ఎంపీడీవో వెంకటేశ్వర్లు కు సన్మాన కార్యక్రమం జరిగింది. సోమవారం గుర్రంకొండ మండల టీడీపీ అధ్యక్షుడు నాయిని జగదీష్ ఆధ్వర్యంలో టీడీపీ నేతలు ఆయనకు పూలమాలలు వేసి, పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. మండల అభివృద్ధి కి ఆయన చేసిన సేవలను కొనియాడారు. పేద ప్రజల సమస్యలపై అంకిత భావంతో పని చేశారని కొనియాడారు. విశ్రాంత ఉద్యోగిగా ప్రశాంత జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యోగేంద్ర, నౌషాద్, చలం, శేఖర్, రెడ్డెప్ప రెడ్డి, మహాత్మారెడ్డి, జయసూరి, వెంకటరమణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## సింగిల్ విండో నూతన చైర్మన్ కు ఘన సన్మానం.

కలికిరి జూన్ 30 మనం న్యూస్ :కలికిరి మండల సింగిల్ విండో నూతన చైర్మన్ గా ఎన్నికైన నల్లారి చంద్ర కుమార్ రెడ్డి కి స్థానిక టీడీపీ నాయకులు, ముస్లిం సోదరులు, రైతులు ఘనంగా సన్మానించారు. స్థానిక అమరనాథ రెడ్డి భవన్ లో సోమవారం ఆయనకు పుష్పగుచ్చాలు అందించి, పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆయన గతంలో ఎంపీపీ గా చేసిన సేవలను కొనియాడారు. రైతు పక్షపాతి ఐన ఆయన చైర్మన్ గా ఎంపికవడం రైతులకు న్యాయం జరుగుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్లారి లక్ష్మీకర్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు షేక్ నిజాముద్దీన్, వెంకటనారాయణ రెడ్డి, సిబ్బాల దినకర్, చంద్ర, వైజాగ్ భాషా తదితరులు పాల్గొన్నారు



## సుపరిపాలనలో తొలి అడుగు

**ఇంటింటికి టీడీపీపై సమీక్ష**

రాయచోటి జూన్ 30 మనం న్యూస్: రాయచోటి టీడీపీ కార్యాలయంలో సోమవారం ఇంటింటికి టీడీపీ కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించబడింది గ్రామ మండల స్థాయి టీడీపీ నాయకులు ఈ సమావేశంలో పాల్గొని కార్యక్రమాన్ని ప్రభావవంతంగా అమలు చేయాల్సిన తీరును చర్చించారు సంవత్సర కాలంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేసిన అభివృద్ధి సంక్షేమం పై అదే విధంగా ప్రజలలో పార్టీ విధానాలు అభిప్రాయాలను పరిచయం చేయాలని నాయకులు నిర్ణయించారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 47 వినతులు

**కమిషనర్ ఎన్.మౌర్య**






తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిష నర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 47 వినతులు వచ్చాయని కమిషనర్ మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 16 మంది తమ సమస్యలు తెలుపగా, 31 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. ఎస్టీవీ నగర్ నందు కొత్త కాలువలు, రోడ్లు వేయాలని, 12,13,14 డివిజన్లలో పాడైన భూగర్భ డ్రైనేజీ స్థానంలో కొత్తది ఏర్పాటు చేయాలని, వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ లు కోరారు. నగరంలోని పలు ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని, భవానీ నగర్ నందు, సాయి విష్ణు లే అవుట్ నందు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, సుందరయ్య నగర్ లో డ్రైనేజీ కాలువ తవ్వి వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతు న్నాయని, కపిలతీర్థం పెద్ద కాలువ శుభ్రం చేయించాలని, గాంధీ రోడ్ నందు రోడ్డు తవ్వి వదిలేశారని, చిరు వ్యాపారులు ఆక్రమణ చేసి వ్యాపారులు చేస్తున్నారు పరిష్కరించాలని, భారతి బస్టాండ్ వేలంలో టెండర్ దక్కించుకున్న ఇంకా ఇవ్వలేదని, గొల్లవాని గుంట వద్ద వ్యవసాయ భూములు ముంపుకు గురికాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, నూతనంగా అప్గ్రేడ్ చేసిన స్కూళ్ళ లో కంటింజెంట్ వర్కర్స్ నియమించాలని, ఫుట్ పాత్ పై విక్రయిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించాలని, గొల్లవాని గుంట నందు రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని అదనపు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు. కాగా ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో సుందరయ్య నగర్ నుండి అందిన పిర్యాదును సోమవారం మధ్యాహ్నం అధికారులతో కలసి కమిషనర్ ఎన్.మౌర్య క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# కలెక్టర్ పిజిఆర్ఎస్ కు 296 అర్జీలు!

**ఆర్జీలకు మొదటి ప్రాధాన్యతతో పరిష్కరించాలి**

**జిల్లా జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**



తిరుపతి కలెక్టరేట్, జూన్ 30 (మనం న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన పిజిఆర్ఎస్ లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓలు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి రెవెన్యూ అధికారి జి. నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్రరెడ్డి, శివశంకర్ నాయక్, సుధారాణి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ -145, సివిల్ సప్లై -18, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -6, జాతీయ రహదారులు -3, విద్యుత్ శాఖ -5, పంచాయతీరాజ్ -13, స్కూల్ ఎడ్యుకేషన్ -17, సర్వే శాఖ -7, రూరల్ పావర్టీ -5, పోలీస్ శాఖ -7, ట్రాన్స్కో -1, టూరిజ%శీ% -1, పశుసంవర్ధక శాఖ -1, ఏపీఐఐసీ -1, గ్రామ వార్డు సచివాలయ శాఖ -1, ఇరిగేషన్ -2, బీసీ వెల్ఫేర్ -1, సోషల్ వెల్ఫేర్ -46, ఫ్యామిలీ వెల్ఫేర్ -1, మత్స్య శాఖ -3, ఆర్టీసీ -2, రూరల్ డెవలప్మెంట్ -5, వైద్య ఆరోగ్యశాఖ -1, పొల్యూషన్ -2, ఎక్సైజ్ శాఖ -2, మొత్తం 296 అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు వచ్చిన అర్జీల పై దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరైన వివిధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ట్యాంకుల సుందరీకరణ.. పనులు వేగంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**





తిరుపతి కలెక్టరేట్, జూన్ 30 (మనం న్యూస్) తిరుపతి నగరంలోని పలు ట్యాంకులు(కుంటలు) సుందరీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం తిరుపతి కలెక్టర్ ఛాంబర్ నందు తిరుపతి నగరంలోని వివిధ ట్యాంకర్ లు సుందరీకరణ పనుల పురోగతి పై జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటి వనరులను అభివృద్ధి చేయడానికి ట్యాంకుల పునరుద్ధరించడం కోసం సుందరీకరణ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్యంగా దామినేడు, పేరూరు, ఆవిలాల రామక్క చెరువు, తూకివాక వెంకటాపురం, వెలమండ్యం వినాయక సాగర్, పాన్ చెరువు, గొల్లవాని గుంట, కోరమేనుగుంట చెరువుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. కాగా స్మార్ట్ సిటీ లో భాగంగా వినాయకా సాగర్, గొల్లవాణి గుంట ఇప్పటికే అభివృద్ధి చేశారని, మిగిలిన వాటి అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కొరమేను గుంట చెరువుకు సంబంధించిన వాకింగ్ ట్రాకర్స్, ప్లాంటేషన్ సంబంధించిన అభివృద్ధి పనులను తొందరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ వెంకటప్రసాద్, తుడ ఎస్ఈ కృష్ణ రెడ్డి, ఈఈ రవీంద్రనాథ్, డిపిఓ సుశీలాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కె. వెంకటరమణ సేవలు చిరుస్మరణీయం

**42 ఏళ్ల వెంకటరమణ సేవలు అమోఘం.**

**కె. వెంకటరమణ ఘనంగా సన్మానించిన ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ ఉద్యోగ సంఘాల నాయకులు.**





రామచంద్రపురం: రామచంద్రపురం మండలం రెవెన్యూ తహసిల్దార్ గా పనిచేసి పదవీ విరమణ పొందుతున్న కే వెంకటరమణ సేవలు చిరుస్మరణీయమని ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని)అన్నారు. సోమవారం తిరుపతిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో వెంకటరమణ పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యఅతిథిగా హాజరై దుశ్యాలువ, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. 42 సంవత్సరాలు రెవెన్యూ శాఖలో వివిధ హోదాలలో పేద ప్రజలకు నిస్వార్ధంగా సేవలు అందించి ప్రజల మన్ననలు పొందిన వెంకటరమణ సేవలను కొనియాడారు. పదవీ విరమణ పొందిన అనంతరం తన శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపడానికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, చేకూరి జనార్దన్ చౌదరి, మాజీ ఎంపీపీ తానికొండ కేశవుల నాయుడు, కోరా హరి ప్రసాద్, కే నరసింహారెడ్డి చంద్రగిరి తహసిల్దార్ శివరాం సుబ్బయ్య, డిప్యూటీ తహసిల్దార్ లు ఎం అన్వర్ భాష, అమృత, ఆర్ ఐ లక్ష్మీనారాయణ, వీఆర్వోలు రాజశేఖర్, గుణ భూషణ్ నాయుడు, శ్రీనివాసులు, ఝాన్సీ రాణి, బాబు, నరసింహులు, వెంకటరమణ, ప్రదీప్ నాయుడు, వంశీకృష్ణ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎస్పీడీసీఎల్ అధికారుల సేవలు అమూల్యం



తిరుపతి, జూన్ 30: ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) పరిధిలో వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ పదవీ విరమణ పొందుతున్న జనరల్ మేనేజర్ ఎస్ఎల్ అంజనీ కుమార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మొహమ్మద్ అయూబ్ ఖాన్, పర్సనల్ ఆఫీసర్ పి. గజేంద్ర కుమార్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వికె దశరథ రామ్ ల సేవలు అమూల్యమని ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు కే. గురవయ్య, పి. అయూబ్ ఖాన్ లు పేర్కొన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు గురవయ్య, అయూబ్ ఖాన్ తదితరులు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హోదాల్లో వారు వినియోగదారులకు అందించిన సేవలను కొనియాడారు. వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ సంస్థ అభివృద్ధికి వారు తమ వంతు సహకారాన్ని అందించారని తెలిపారు. పదవీ విరమణ పొందిన అధికారులు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హోదాల్లో విధుల నిర్వహణలో తమకు సహకరించిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని సంస్థ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చాలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, కెఆర్ఎస్ ధర్మజ్ఞాని, పిహెచ్ జానకిరామ్, కె. ఆదిశేషయ్య, ఎన్. శోభా వాలెంటీనా, కె. రామ్మోహన్ రావు, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె. జనార్ధన్ నాయుడు, సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ వి. శ్రీనివాస ఆంజనేయ మూర్తి, జనరల్ మేనేజర్లు సిహెచ్ రామచంద్ర రావు, సురేంద్ర రావు, ప్రసాద్, వెంకటరాజు, మురళీ కుమార్, నరేంద్రనాథ్, మధు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కోడి వ్యర్థాలతో వెళుతున్న వాహనం బోల్తా



పూతలపట్టు జూన్ 30 (మనం న్యూస్): కోడి వ్యర్థాలతో వెళుతున్న వాహనం పూతలపట్టు మండలం రంగంపేట క్రాస్ సమీపన టాటా ఏసీ వాహనం సోమవారం బోల్తా పడింది ఈ సంఘటన రంగంపేట క్రాస్ సమీపంలోని జాతీయ రహదారిపై జరిగింది అని స్థానికులు వివరాల మేరకు చిత్తూరు వైపు నుంచి తిరుపతి వైపు కోడివర్తాలను తీసుకొని వెళుతున్న టాటా ఏసీ వాహనం అదుపుతప్పి పడిపోయింది ఇందులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలు అయింది దీనిపై పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



రామచంద్రపురం: తిరుపతి జిల్లా, రామచంద్రపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని గుర్తు తెలియని వ్యక్తి ఆదివారం రాత్రి రుయా హాస్పిటల్ లో మృతి చెందారు. ఆర్ సి పురం పోలీసుల సమాచారం మేరకు సుమారు 40 సంవత్సరాల వయస్సు కలిగిన మగవ్యక్తి ని అనారోగ్య కారణాలతో ఎవరో సి రామాపురం విల్లాస్ వద్ద ఈ నెల 24 వతేది తెల్లవారుజామున రోడ్డు ప్రక్క వదిలి పెట్టి వెళ్లారు. రోడ్డు పక్కన పడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని పోలీసులు గుర్తించి వైద్యం తిరుపతి రుయా ఆసుపత్రిలో చేర్పించారు. ఆ వ్యక్తిని విచారించగా శ్రీనివాసులు అని పేరు మాత్రమే తెలియజేసినట్లు పోలీసులు తెలిపారు. అడ్రస్ మాత్రం తెలపలేదు. మృతి చెందిన వ్యక్తిని గుర్తించిన వారు రామచంద్రపురం పోలీస్ సంప్రదించాలని కోరారు. సంప్రదించాల్సిన పోన్ నంబర్ చంద్రగిరి సీఐ 9000796760, వెంకటేష్ రైటర్ ఆర్ సి పురం=7702469646, రాజశేఖర్, కానిస్టేబుల్ 7893030879 సమాచారం ఇవ్వాలని కోరారు.

## పంచాయతీ కార్యదర్శిక సురేంద్ర బాబుకి పదవి విరమణ

**హాజరైన అధికారులు కుటుంబ సభ్యులు**



రామసముద్రం జూన్ 30 మనం న్యూస్: రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె గ్రామపంచాయతీ కార్యదర్శి గా పని చేస్తూ సోమవారం పదవి విరమణ.కె. సురేంద్ర బాబును ఘనంగా సన్మానించారు.వీరు మాట్లాడుతూ మొట్ట మొదటిగా సిరికల్చర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించి అంచెలు, అంచెలుగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేచేస్తూ, పంచాయతీ కార్యదర్శిగా పలు మండలాల్లో పనిచేస్తూ మండలానికి వచ్చి ఇక్కడ పదవీ విరమణ చేశానన్నారు.నాకు సహాయ సహకారాలు అందించి న నాతోటి సహ చర ఉద్యోగులకు, అధికారులకు, ప్రజలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతు న్నానన్నారు. ఎంపిడిఓ భానుప్రసాద్, సిబ్బంది మాట్లాడుతూ బాధ్యతలు తన విధులను చక్కగా నిర్వర్తించారని కొనియాడారు.శేషజీవితం కుటుంబ సభ్యులతో గడపాలని ఏళ్లప్పుడూ ఆ ఏడు కొండలు వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కుసుమ కుమారి, ఎంపిడిఓ భానుప్రసాద్, డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్,ఎం ఈఓ హేమలత,సీనియర్ అసిస్టెంట్ రెడ్డెప్ప, ఏ ఓ మాధవి,పంచాయతీ సెక్రటరీ మునిస్వామి నాయక్, రెడ్డిశేఖర్ భాస్కర్ గౌడ్,మినికి సుబ్బారెడ్డి,రెడ్డెప్ప నాయుడు,రెడ్డివీరేగౌడ్ కుటుంబ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి...
## చేతి వృత్తులే ఊతం: డాక్టర్ ఎం మోహన్

**సి రామాపురంలో టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభం**



రామచంద్రపురం: గ్రామీణ ప్రాంతాలలోని మహిళల ఆర్థిక అభివృద్ధికి చేతివృత్తులే మంచి ఊతాన్నిస్తాయని జన శిక్షణ్ సంస్థాన్ డైరెక్టర్ డాక్టర్ ఎం మోహన్ అన్నారు. మండలంలోని సి రామాపురం గ్రామంలో మహిళలకు రాస్ - జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే చేతి వృత్తులు నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు రుణాలు ఇప్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తామని తెలియజేశారు. అనంతరం టైలరింగ్ శిక్షణా కార్యక్రమానికి హాజరైన మహిళలకు శిక్షణా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాస్ కోఆర్డినేటర్ రామాంజనేయులు, జనసిక్షణ సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ బి సుధాకర్ రెడ్డి, టైలరింగ్ టీచర్ సుమతి రాస్ సిబ్బంది శిల్ప, మహిళలు పాల్గొన్నారు

## అకడమిక్ కన్సల్టెంట్ లకు అన్యాయం చేయవద్దు

**సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎన్. మాధవ్**



శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నందు ఎన్నో ఏళ్ళుగా విశ్వవిద్యాలయాన్ని నమ్ముకొని పని చేస్తున్న 243 మంది అకడమిక్ కన్సల్టెంట్ లకు ఫర్ఫార్మెన్స్ సమీక్ష ఇంటర్వ్యూ ల షెడ్యూల్ ప్రకటించారని అయితే దీనిని అడ్డుపెట్టుకొని తమను తొలగించబోతున్నారనే భయాందోళనలకు అనేక మంది అకడమిక్ కన్సల్టెంట్స్ గురవుతున్నారని సమీక్ష వారి కడుపు కొట్టే విధంగా కాకుండా వారికి ఉద్యోగ భద్రత కల్పించే విధంగా ఉండాలని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎన్. మాధవ్ పత్రికా ప్రకటన లో కోరారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన పిహెచ్డి పట్టా కలిగి ఉండి, అదనంగా నెట్, సెట్, రీసెర్చ్ ఆర్టికల్స్, పబ్లికేషన్స్ తో పాటు ఐదు సంవత్సరాల నుండి ఇరవై సంవత్సరాల వరకు అనుభవం కలిగిన వారు కూడా ప్రభుత్వాలు మారిన ప్రతిసారి ఆ ప్రభుత్వ విధానాలకు మరియు రాజకీయ కారణాలు తో ఇబ్బందులకు గురి చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సహృదయం తో ఆలోచన చేసి విద్యార్థుల సంఖ్య తగ్గిన చోట వారికి ప్రత్యామ్నాయ అవకాశాలు కల్పించి ఆదుకోవాలని కోరారు. గత ప్రభుత్వం లో చేసిన పొరపాటు ధోరణులను వైపు కాకుండా అర్హులైన అందరికి న్యాయం జరిగే విధంగా ఉపకులపతి, కులసచివులు నిర్ణయం తీసుకొని అందరి ఆదరాభిమానాలు పొందాలని ఈ సందర్భంగా సూచించారు.



## కాణిపాక వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్న రాష్ట్ర ఎక్సైజ్ అండ్ మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

చిత్తూరు జిల్లా కాణిపాకం మనం న్యూస్ జూన్ 30: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని రాష్ట్ర ఎక్సైజ్ అండ్ మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, తన వివాహ వార్షికోత్సవ సందర్భంగా తన కుటుంబ సమేతంగా సోమవారం స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అభిషేక సేవలో పాల్గొన్నారు. వీరికి ఆలయ ఏఈఓ రవీంద్రబాబు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి చిత్తూరు ఎక్సైజ్ అధికారులు మైనింగ్ అధికారులు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వప్న వైష్ణవి దేవిగా అమ్మవారు






చౌడేపల్లి జూన్ 30 మనం న్యూస్: చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామానికి చెందిన స్వయంభు వైష్ణవి దేవి ఆలయంలో వారాహి దేవి నవరాత్రులలో 5వ రోజు న స్వప్న వైష్ణవి దేవిగ అమ్మవారు దర్శనమిచ్చారు ఈ అమ్మవారిని దర్శించుకున్న వారికి దుస్వప్న నివారణ, నిద్ర సమస్యలు నిర్మూలన, భూ గృహ సమస్యల పరిష్కారం జరుగునని తెలిపారు. ఆలయ అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే అమ్మవారికి పంచామృత అభిషేకాలుఅనంతరం దర్శన భాగ్యం కల్పించారు పుంగనూరు చౌడేపల్లి చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ తీర్థ ప్రసాదాలు అందజేశారు ఉభయదారులుగా పుంగనూరు కి చెందిన అనంత మహేష్ సరితలు వ్యవహరించారు.

## నూతన వధూవరులకు కాణిపాకం దేవస్థానంలో 810 రూపాయలతో సామూహిక వివాహం




చిత్తూరు జిల్లా కాణిపాకం మనం న్యూస్ జూన్ 30: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం వద్ద సామూహిక కళ్యాణ మండపన్ని దేవస్థాన అధికారులు తిరిగి సోమవారం ప్రారంభించారు. ఈవో పెంచల కిషోర్ ఆధ్వర్యంలో ఏఈఓ కృష్ణారెడ్డి ప్రత్యేక ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఈవో, ఏఈవోలు మాట్లాడుతూ, 810/ రూపాయలు చెల్లించినట్లయితే దేవస్థానం వద్ద వధూవరులు సామూహిక వివాహం చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకుగాను ముందుగా వధూవరుల వయస్సు ధ్రువీకరణ పత్రం దేవస్థానం వద్ద అందజేయాలని తెలిపారు. పురోహితుడు, మంగళ వాయిద్యాలు మొదలుకొని, స్వామి వారి దర్శనం వరకు అన్ని ఏర్పాట్లు దేవస్థానం చేస్తుందని తెలిపారు.

## చల్లా బాబు ఆశీస్సులు అందుకున్న పగడాల హరి రాయల్



చౌడేపల్లి జూన్ 30 మనం న్యూస్: చౌడేపల్లి సింగిల్ విండో అధ్యక్షుడిగా నియమితులైన పగడాల హరి రాయల్ సోమవారం పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి ఆశీస్సులను అందుకున్నారు ఈ మేరకు ఆయన నివాసానికి వెళ్లిన హరి రాయల్ ను చెల్లా బాబు ఆశీర్వదించారు అదేవిధంగా రైతులకు అందుబాటులో ఉండి పార్టీని బలోపేతం చేస్తూ రైతుల సమస్యలు పరిష్కరించాలని ఆయన సూచించారు అనంతరం సింగిల్ విండో చైర్మన్ యొక్క విధివిధానాలను దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నేత మాదిరాజు ప్రదీప్ రాజు సీనియర్ నాయకులు లక్ష్మణరాజు (పతిరాజు) కార్తీక్ రాయల్ సాగర్ నాయుడు రెడ్డి ప్రసాద్ ప్రహ్లాద చౌడేపల్లి మండలానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో జానపద గాయకుడు



శ్రీకాళహస్తి జూన్ 30 మనం న్యూస్: శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీ వాయు లింగేశ్వర స్వామిని సోమవారం తెలుగు సినీ జానపద పాటల గాయకులు రచయిత అయిన రాహుల్ కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు వీరికి ఆలయ అధికారులు దర్శనం అనంతరం మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వేద పండితులతో ఆశీర్వచనం పలికి స్వామి అమ్మ వాళ్ళ తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపాలిటి సంబంధించి క్లస్టర్ ఇంచార్జిగా సోము నియామకం



కుప్పం జూన్30 మనం న్యూస్: కుప్పంమున్సిపాలిటీకి సంబంధించి క్లస్టర్ ఇంచార్జిగా కౌన్సిలర్ సోమును నియమించారు నాపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గారికి, ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ గారికి, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం గారికి,సురేష్ బాబు గారికి ధన్యవాదాలు తెలిపారు.

# పదవీ విరమణ ఉద్యోగులకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి







రాయచోటి జూన్ 30 మనం న్యూస్: రెవెన్యూ శాఖలో సుదీర్ఘ కాలంపాటు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన మదనపల్లి హెచ్ఎన్ఎస్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ దైవాదీనం లను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఘనంగా సన్మానించారు కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం అనంతరం పదవీ విరమణ పొందిన మదనపల్లి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ దైవాదీనంలకు కలెక్టర్ శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ జిల్లా రెవిన్యూ అధికారి మధుసూదన్ రావు రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్ తాసిల్దార్ నరసింహ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ పదవీ విరమణలు సర్వసాధారణమని రెవెన్యూ శాఖలో సుదీర్ఘ కాలంపాటు విధులు నిర్వర్తిస్తూ మదనపల్లి హెచ్ఎన్ఎస్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ దైవాదీనంలు ప్రజలకు విస్తృత సేవలు అందించారన్నారు రెవెన్యూ సేవలు అందించడంతోపాటు 2024 సాధారణ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారన్నారు ప్రభుత్వ పథకాలను ప్రజలకు పూర్తి స్థాయిలో అందించడంలో రెవెన్యూ శాఖ ప్రధానమైందన్నారు రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు మిగతా శాఖలను కూడా సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ హెచ్ఎన్ఎస్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ తాసిల్దార్ దైవాదీనంలను కలెక్టర్ శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు.

# తిరుమల ఘాట్ రోడ్డులో ప్రమాదం మహిళ మృతి



తిరుమల,జూన్ 30,మనం న్యూస్:తిరుమల నుండి తిరుపతికి వెళ్లు ఘాట్ రోడ్డులో రోడ్డు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో మహిళ మృతి చెందింది రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, నెల్లూరు జిల్లా, బుచ్చినాయుడుపాలెం కు చెందిన సయ్యద్ అరీఫా (41) సంవత్సరాల వయస్సు గల మహిళ తన కొడుకు షమీర్, బంధువు సురేష్ తో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం ఆదివారం ద్విచక్ర వాహనంలో తిరుమలకు వచ్చారు. దర్శనం అనంతరం సోమవారం ఉదయం తిరుమల నుండి తిరుపతికి వారి ద్విచక్ర వాహనంలో బయలుదేరారు తిరుమల నుండి తిరుపతికి వెళ్ళు ఘాట్ రోడ్డు లోని 24వ మలుపు వద్ద మంగళం డిపోకు చెందిన ఏపీ 03 %% 0257 అను నెంబరు గల ఆర్టీసీ బస్సు వారి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ద్విచక్రవాహనంపై ఉన్న సయ్యద్ ఆరిఫా (41) ఘటనా స్థలంలోనే మరణించింది ద్విచక్రవాహనం నడుపుతున్న సురేష్ అనే వ్యక్తితో పాటు అరీఫా కొడుకు షమీర్ స్వల్పంగా గాయపడ్డారు సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అరీఫా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతిలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇద్దరు క్షతగాత్రులను సత్వర చికిత్స నిమిత్తం తిరుపతిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై తిరుమల ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కుప్పం పర్యటనకు జులై 1 న విచ్చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి





### :జిల్లా కలెక్టర్

కుప్పం జూన్ 30 మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా జూలై 01 మరియు 02 తేదీలలో కుప్పంలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సోమవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన లో భాగంగా జూలై 01 వ తేది మంగళవారం సా.5.20 గం.లకు శాంతిపురం మండలం తుమ్మిసి నందు ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుని సా.5.35 గం.లకు కడపల్లెలోని స్వగృహం చేరుకుంటారు. పర్యటనలో రెండవ రోజైన జూలై 02 వ తేది బుధవారం ఉ.8.00 గం.లకు శాంతిపురం మండలం తిమ్మరాజుపల్లె గ్రామం చేరుకుని ఇంటింటి పర్యటన లో పాల్గొంటారని, అనంతరం ఉ.10.50 గం.లకు శాంతిపురం మండలం తుమ్మిసిలోని ఏపి మోడల్ స్కూల్ చేరుకుని పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమలలో పాల్గొని బహిరంగ సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. కార్యక్రమంలో తదుపరి మ.1.55 గం.లకు కడపల్లి స్వగృహం చేరుకుని, మ.3.05 గం.లకు కుప్పం ఏరియా ఆసుపత్రి చేరుకుని టాటా సంస్థ ద్వారా డిజిటల్ నెర్వ్ సెంటర్ ను ప్రారంభించి సా.4.20 గం.లకు తుమ్మిసి హెలిప్యాడ్ చేరుకుని బెంగళూరు తిరుగు ప్రయాణం అవుతారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చంద్రగిరి మండల సర్వ సభ్య సమావేశం..

### మండలంలో గంజాయిని అరికట్టాలి ఎమ్మెల్యే పులివర్తి నాని




చంద్రగిరి జాన్ 30 మనం న్యూస్ : చంద్రగిరిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుదామని ఎమ్మెల్యే పులివర్తి నాని పిలుపునిచ్చారు. చంద్రగిరి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నాని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీలు సర్పంచులు ఇతర ప్రజా ప్రతి నిధులు మండలంలో నెలకొని సమస్యలను తన దృష్టికి తీసుకుని రావాలని కోరారు. ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారానికి కావలసిన నిధులను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు.పడకేసిన అభివృద్ధిని ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తున్నట్లు వివరించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా ప్రజలకు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అన్ని శాఖల అధికారులు విధిగా మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని,సరైన కారణాలు లేకపోతే వారికి శాఖాపరమైన చర్యలకు సిఫారసు చేస్తామని హెచ్చరించారు.95 శాతం మందికి తల్లికి వందనం అందించడం జరిగిందన్నారు. స్కూల్ పిల్లలకు ప్రత్యేక ఆధార్ డ్రైవ్ ను సంబంధిత అధికారులు సమన్వయంతో నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను కోరారు. మండలంలో నిర్వహిస్తున్న రీ సర్వేలో రైతులకు ఇబ్బంది కలగకుండా రీ సర్వే చేయాలని అధికారులను కోరారు. పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శిలు స్మశాన వాటికలు రోడ్లు,ఇతర సమస్యలను త్వరగా ఎంపీడీవో,తాశీల్దార్ కు దృష్టికి తీసుకువెళ్ళి వాటి వివరాలు ఇవ్వాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన

లే అవుట్ లలో బినామీ పేర్లతో ఇచ్చిన పట్టాలను గుర్తించి వారిపై శాఖాపరమైన తీసుకోవాలని అధికారులకు చెప్పారు.త్వరలోనే చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద అన్న క్యాంటీన్ ప్రారంభిస్తామని తెలిపారు.మండలంలో విచ్చల విడిగా గంజాయి ఉందని, ఇంతవరకు ఎందుకు ఒక్క కేసు కూడా నమోదు చేయలేదని ఎక్సైజ్ శాఖ అధికారులపై తీవ్ర స్థాయిలో మండి పడ్డారు.అతి త్వరాలనే రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తామని తెలియజేశారు. రోడ్డు విస్తరణ పనులను పార్టీలకు అతీతంగా ముందుకు రావాలని చంద్రగిరి ప్రజలను,ప్రజా ప్రతినిధులను కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరామ సుబ్బయ్య,ఎంపీడీవో వెంకటరత్నం నాయుడు ఎంపీటీసీలు,సర్పంచులు,మరియు ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మహిళల కోసం ఉచితంగా రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్

### బిఎన్ కండ్రిగ వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి

### స్విమ్స్ ఆధ్వర్యంలో పుత్తేరి, గాజుల పెళ్లూరు గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్






పింక్ బస్సుల ద్వారా మహిళల కోసం ఉచితంగా రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్టు బిఎన్ కండ్రిగ వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి తెలిపారు. టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో సోమవారం బిఎన్ కండ్రిగ పిహెచ్ సి పరిధిలోని పుత్తేరి, గాజుల పెళ్లూరు గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.

జులై 1 నుండి బంగారు పేట పిహెచ్ సి పరిధిలో..... జులై 1న చింతగుంట, పాపమాంబాపురం. జులై 3న జంగాలపల్లి, పారవోలు. జులై 4న పాలంకోట, సోమసానిగుంట.

స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో వైద్యాధికారి డాక్టర్ ఉదయకుమార్, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ చైతన్య భాను, సర్పంచులు జి.రామ్మూర్తి, గంగయ్య, కార్యదర్శులు నాగార్జున, మీన, స్థానిక నాయకులు పార్థసారథి, రాజేంద్ర, భాస్కర్, సూపర్వైజర్ జ్యోతి, సిహెచ్ వోలు వెంకటేశ్వర్లు, ఎం.నేత్ర, ఏఎన్ఎంలు సుజనరాణి, రేవతి, దీప, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

Follow @Manamnews

# రాష్ట్రంలో బాబు నయవంచన పాలన కొనసాగుతుంది

**దీనికి చరమగీతం పలకాలని పిలుపు**

**ఎన్నికల హామీలను పూర్తిగా విస్మరించిన బాబు**

**వైసీపీ జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపణ**

**ప్రజాక్షేత్రంలో బాబు మోసాలను వివరించాలి: విజయానంద రెడ్డి స్పష్టం**




చిత్తూరు జూన్ 30 మనం న్యూస్: ప్రజా సమస్యలను పట్టించుకోకుండా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ యోగా పేరుతో డ్రామాలు ఆడుతున్నారని పార్టీ జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. సోమవారం చిత్తూరు జిల్లా కేంద్రంలో ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఎం సి విజయనంద రెడ్డి సమక్షంలో సోమవారం బాబు ష్యూరిటీ %-% మోసం గ్యారంటీ" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అసలు అభివృద్ధి కంటే ప్రచారమే పెద్దగా చేస్తూ, ప్రజలకు హామీలను ఇచ్చి మోసం చేస్తున్నారని భూమన విమర్శించారు. ప్రతిపక్షాలను ఎదుర్కోవడం వల్ల ప్రజా సమస్యలు బయటపడతాయనే భయంతో, తప్పుడు కేసులు బనాయించి వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలను బెదిరింపులకు గురి చేస్తున్నట్లు ఆయన ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో ఈ రకమైన వ్యవహారాలు సరైన పద్ధతి కాదన్నారు. ప్రజల మాట వినకుండా అధికారాన్ని దుర్వినియోగం చేస్తే, ప్రజలే దీన్నికి తగిన బుద్ధి చెబుతారు అని హితవు పలికారు. చంద్రబాబును నమ్మితే పులి నోట్లో తల పెట్టినట్టేనని చెప్పినా జనం వినలేదని, బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ అంటూ నిండా ముంచారని, బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అని తొమ్మిది నెలల్లో రుజువైందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు చెప్పిన మాటలు, ఎన్నికల వేళ ముసలామె కూడా బటన్ నొక్కుతుందని, అదేమైనా గొప్ప విషయమా అన్నారని అంతటితో సూపర్ సిక్స్ అంటూ మ్యానిఫెస్టోలో 143 హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. తొమ్మిది నెలల్లో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అని ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. ఎన్నికల్లో ఆ పార్టీ నాయకుల్ని పంపినపుడు చెప్పిన మాటలు ఎవరు మర్చిపోలేదన్నారు. పెద్దలకు 18వేలు అంటూ మహిళల్ని మోసం చేశారని, 50ఏళ్లు నిండితే వారికి 48 వేలు ఇస్తామన్నారని, రైతులకు రూ.20 వేలు, యువతకు డబ్బులిస్తామని మోసం చేశారని ఆరోపించారు. హామీలకు గ్యారంటీ అంటూ ఇంటింటికి బాండ్లు పంచిపెట్టారని, అమలు చేయకపోతే చొక్కా పట్టుకుని నిలదీయాలన్నారని గుర్తు చేశారు. 9 నెలల్లో అమరావతి పేరుతో ఇప్పటికే రూ.50వేల కోట్లు తీసుకొస్తున్నారని చెప్పారు. అమరావతి కోసం వరల్డ్ బ్యాంక్, జర్మనీ నుండి అప్పులు చేస్తున్నారని, మార్క్‌ఫెడ్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ నుంచి రూ.8 వేల కోట్లు, ఏపీఎంఎస్ఐడిసి తెచ్చి అప్పులతో కలిపి రూ.1.48 లక్షల కోట్ల అప్పులు తీసుకు వస్తున్నా సూపర్ సిక్స్ అమలు చేయలేదని ఆరోపించారు. ఇన్ని అప్పులు తెచ్చినా ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల ఎందుకు అమలు చేయడం లేదన్నారు. వైసీపీ హయంలో అమలు చేసిన పథకాలను కూడా కొనసాగించడం లేదని, రైతు భరోసా, వసతి దీవెన, విద్యాదీవెన, చేయూత, ఆసరా, సున్నా వడ్డీ, ఆరోగ్య శ్రీలను ఎగ్గొట్టారని, వాహన మిత్ర, నేతన్ననేస్తం, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, చేదోడు, తోడు వంటి పథకాలను ఎగ్గొట్టారని ఆరోపించారు. పిల్లలకు ట్యాబ్‌లు ఇచ్చే పథకాలను కూడా మాయం చేశారని, రూ.1.45 లక్షల కోట్ల అప్పులు ఎవరి జేబుల్లోకి వెళుతున్నాయని ప్రశ్నించారు. తల్లికి వందనం కార్యక్రమం 80 లక్షల మంది పిల్లలకి ఇవ్వాల్సి ఉన్న కేవలం 30 లక్షల మందికి మాత్రమే చెల్లించి దాదాపు 50 లక్షల మంది విద్యార్థులకు మోసం చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల అందించిన ఘనత దక్కిందని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త విజయనంద రెడ్డి స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో విస్మరించారని దీనిని ప్రజలకు వివరించడంలో గ్రామస్థాయి పంచాయతీ స్థాయి వైసీపీ నేతలు కృషి చేయాలని కోరారు. బాబు మోసపు హామీలను ప్రజలకు వివరిస్తూ ప్రజాక్షేత్రంలో వారి మోసాలు ఎండ కట్టాలన్నారు. కరోనా అంటే కష్ట సమయంలో సైతం సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే సాధ్యమైందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రాష్ట్ర మొదిలియార్ సంఘం అధ్యక్షులు జ్ఞాన జగదీష్, రాష్ట్ర ఎంప్లాయిస్ %&% పెన్షనర్స్ వైస్ ప్రెసిడెంట్ విజయ సింహ,రాష్ట్ర పంచాయతీ రాజ్ వింగ్ సెక్రెటరీ జనార్దన్, చిత్తూరు పట్టణ అధ్యక్షులు కె పి శ్రీధర్,గుడిపాల మండల అధ్యక్షులు ప్రకాష్,రూరల్ మండల జడ్పీటీసీ బాబు నాయుడు,గుడిపాల మండల ఎంపీపీ ప్రసాద్ రెడ్డి మరియు నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొనారు.

# ప్రభుత్వ భూములను సంరక్షించండి



పుంగనూరు జూన్ 30 మనం న్యూస్ :పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ భూములను సంరక్షించాలని ఎస్సీ,ఎస్టీ మానటరింగ్ కమిటి సభ్యులు ఎన్ఆర్.అశోక్ , నరసింహులు కోరారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాము అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ మానటరింగ్ కమిటి సమావేశం నిర్వహించారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు పట్టణ , గ్రామీణ ప్రాంతాలలో కబ్జాలకు గురౌతున్న ప్రభుత్వ భూములపై కూడ చర్చించారు. ఈ సందర్భంగా దళిత నాయకుడు యమల సుదర్శన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రభుత్వం నుంచి కేటాయించిన నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు స్మశనాలను కూడ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో అనాదీనంగా ఉన్న భూములను గుర్తించి ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఇండ్ల పట్టాలను మంజూరు చేయాలన్నారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ మానటరింగ్ కమిటి సభ్యుడు ఎన్ఆర్.అశోక్ మాట్లాడుతూ ఎక్కడ చూసిన చెరువులను, ప్రభుత్వ భూములను యదేచ్చగా ఆక్రమించుకుం టున్నారని తెలిపారు. అధికారులు స్పందించి ప్రభుత్వ భూములు ఆక్రమించు కుంటున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండ పట్టణంలో కుక్కల బెడద ఎక్కువుగా ఉందని, వాహనదారులపై , పాదచారులపై దాడులు చేస్తున్నాయని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. వీటిని అరికట్టాలని ఆయన కోరారు. ఎస్సీ కార్పోరేషన్ రుణాలు తమకు మంజూరైయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈఈ మహేష్, సీఐ సుబ్బ రాయుడు, ఏడి శ్రీనివాసులు,సీడీపీవో రాజేశ్వరి, నాయకులు రామయ్య, ఎం నరసింహులు, శంకరప్ప, చిన్నప్ప, వెంకట్రమణ, బి.నరసింహులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరి నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం

**ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి తిరుపతి రూరల్ టిడిపి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి**




తిరుపతి రూరల్, జూన్ 30 (మనం న్యూస్) కూటమి ప్రభుత్వంలో సుపరిపాలనుకు తొలి అడుగు ... ఇంటి ఇంటికి మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమానికి నియోజక వర్గంలోనీ ఆరు మండలాల అధ్యక్షులు , క్లస్టర్, బూతు ఇన్చార్జులు, కార్యకర్తలు. కూటమి ప్రభుత్వ పాలనలో సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధిని .... గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో చేసిన అరాచకాలు,దౌర్జన్యాలు ప్రజలకు వివరించాలి. ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త విధిగా తీసుకోవాలి. కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సరకాలంలో ఎమ్మెల్యే పులివర్తి నాని గారు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు : నియోజకవర్గ టిడిపి మండల అధ్యక్షులు.నియోజకవర్గస్థాయి వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ, క్లస్టర్ , బూతు ఇన్చార్జులు పార్టీ కార్యక్రమాలు బాధ్యతగా నిర్వహించాలి. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేను మీ కుటుంబసభ్యుడిని ... ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటా.నియోజకవర్గ వ్యాప్తంగా 934 అభివృద్ధి పనులను 651 కోట్లు రూపాయలతో చేపట్టాం.అభివృద్ధి అంటే బెంచీలు వేయడం.... అక్రమ సంపాదనతో ఓటర్లకు తాయిలాలు ఇవ్వడం కాదు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలు దాదాపు పూర్తయింది. ముఖ్యమంత్రి ఆదేశానుసారం రేపునేల 2 వ తేదీ నుండి ఇంటింటికి మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నాం.గ్రామస్థాయిలో ప్రతి ఒక్క నాయకుడు సహకరించాలి.... అప్పుడే మన ఈ కార్యక్రమం విజయవంతమవుతుంది.కార్యకర్తలతో నేను మమేకమవుతా .... తెలిసో.. తెలియకో నేను పొరబాట్లు చేసి ఉంటే నన్ను మన్నించాలి. గ్రామస్థాయిలో గ్రూపు రాజకీయాలు మానేయాలి.... ప్రతి ఒక్క కార్యకర్త టిటిపి పార్టీకి పనిచేయాల్సిందే. మీ గ్రామాలలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను దాదాపు పూర్తి చేశా ఎమ్మెల్యే పులివర్తి నాని. డ్రైనేజీ వ్యవస్థను త్వరలో పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకుంటున్నాం. మామిడి రైతులను ఆదుకొనే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొంది.ఇకపై మామిడి రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా దీర్ఘకాలిక సమస్యలు గోవింద దామం , రోడ్లు వెడల్పు ను త్వరలో పూర్తి చేస్తాం. గత ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి సొంత పంచాయతీలో అండర్ డ్రైనేజీ పనులు సుమారు 13 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపాం....త్వరలో పూర్తి చేస్తాం. గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో రాష్ట్రాన్ని అస్తవ్యస్తము చేశారు.ముఖ్యంగా చంద్రగిరి నియోజకవర్గంలోని సహజ వనరులను ఎలా దోచుకున్నారో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు. కార్యకర్తలు అందరం కలసి కట్టుగా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చిన చంద్రగిరి ఎమ్మెల్యే ప్రవర్తి నాని. చంద్రగిరి నియోజకవర్గానికి 30 సంవత్సరాల తర్వాత టిడిపి అభ్యర్థి అయిన నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి చంద్రబాబు నాయుడు కి కానుకగా ఇచ్చారు. మీ కష్టసుఖాల్లో కుటుంబ సభ్యుడిగా తోడై ఉంటా... మీ రుణం తీర్చుకుంటా. ఈ కార్యక్రమంలో తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, తిరుపతి రూరల్ టిడిపి మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, దామా సాయి రాయల్, హరి రామ్ రెడ్డి, మునిరత్నం రెడ్డి, మోహన్ రెడ్డి పెరుమాళ్, చంద్రగిరి నియోజకవర్గ 6 మండలాల టిడిపి అధ్యక్షులు, టిడిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కళ్యాణ వెంకటేశ్వర స్వామి సాక్షాత్కార వైభవోత్సవాలు ప్రారంభం



చంద్రగిరి, జూన్ 30 మనం న్యూస్ :చంద్రగిరి మండలం శ్రీ నివాసమంగాపురంలో వెలిసి ఉన్న శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సాక్షాత్కార వైభవోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు జరుగనున్నాయి. ఇందులో భాగంగా సోమవారం ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి,తోమాలసేవ,కొలువు, ఎ ౕ ం చ ా ం గ ౕ శ్రవణం,సహస్రనామార్చన నిర్వహించారు.ఉదయం 11 నుండి 12 గంటల వరకు ఆలయ ముఖ మండపంలో శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు.పాలు,పెరుగు,తేనె, పసుపు,చందనం,కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు.సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు ఊంజల్ సేవ చేపట్టారు.రాత్రి 7 గంటలకు పెద్దశేష వాహనంపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు.అదే విధంగా జూలై 01న మంగళవారం హనుమంత వాహనంపై,జూలై 02న బుధవారం గరుడ వాహనంపై స్వామివారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.

**జూలై 03న పార్వేట ఉత్సవం**

జూలై 03వ తేదీన గురువారం ఉదయం తోమాల సేవ,కొలువు,పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన,శాత్తుమొర, అనంతరం ఉదయం 07 %-%11 గం.ల వరకు ఉత్సవ మూర్తులు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు.ఉదయం 11 %-% 02 గం.ల మధ్య పార్వేట ఉత్సవం జరుగనుంది.ఈ సందర్భంగా ఆస్థానం,వైదిక,సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి,ఏఈవో గోపినాథ్,టెంపుల్ ఇన్స్పెక్టర్ ద్వారక ముని కుమార్,అర్జితం ఇన్స్పెక్టర్ ధన శేఖర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.




# ఆంధ్ర ప్రదేశ్ వైద్య మండలి రెండు రోజుల రిజిస్ట్రేషన్ సక్సెస్

తిరుపతి,జూన్ 30,మనం న్యూస్: తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి రిజిస్ట్రేషన్ ఆదివారం రాత్రి 9 గంటలకు వరకు ఈ ప్రక్రియ దిగ్విజయంగా కొనసాగిందని, తిరుపతి పరిసరాల ప్రాంతాల డాక్టర్లు విరివిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అని ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి చైర్మన్ డాక్టర్ దగ్గు మాటి శ్రీహరి రావు ఈ సందర్భంగా తెలిపారు. మొత్తం డాక్టర్లు 650 మంది రిజిస్ట్రేషన్, రీ -రిజిస్ట్రేషన్, ఎన్ ఓ సి లు, మరియు నూతన రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు.వయోవృద్ధుల డాక్టర్లు ఈ ప్రక్రియ చాలా బాగుందని, ఈ ప్రక్రియను మరల ఎస్ వి వైద్య కళాశాలలోనే కొనసాగించాలని డాక్టర్ శ్రీహరి రావు ని కోరినారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరలో మరల డిసెంబర్ నెలలో కానీ జనవరిలో గాని రెండవ రౌండ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవి ప్రభు, సామాజిక వైద్య విభాగ అధిపతి డాక్టర్ ఎస్. సునీత, ఐ.ఎం.ఏ డాక్టర్లు,డాక్టర్ వాసుదేవ నాయుడు, డాక్టర్ జనార్ధన్, డాక్టర్ యుగంధర్, డాక్టర్ హరికృష్ణ, విజయవాడ ఏపీఎంసీ సిబ్బంది, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్వో వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరియు డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి: సిపిఎం



తిరుపతి నగర నడిబొడ్డున ఉన్న 44,43, 34, 35 డివిజన్ లకు సంబందించిన సుందరయ్యనగర్, రైల్వే కాలనీ, యశోదా నగర్, మరియు సప్తగిరి నగర్ నందు డ్రైనేజీ మరియు రోడ్లు చాలా అధ్వాన్నంగా తయారయ్యాయని పేర్కొంటూ సిపిఎం ఆధ్వర్యంలో సుందరయ్య నగర్ – రైల్వే కాలనీ రహదారి పై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి. సుబ్రమణ్యం, నగర కార్యదర్శి కె. వేణుగోపాల్, జిల్లా కమిటీ సభ్యులు ఎన్. మాధవ్, నగర నాయకులు నరేంద్ర, బుజ్జి మాట్లాడుతూ సుందరయ్యనగర్ – రైల్వే కాలనీ ప్రధాన రహదారి పై రోడ్డును తవ్వి రెండు నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు పూడ్చకపోవడం తో ఆ గుంతలు లో కార్లు, బైక్ లు, మహిళలు మరియు చిన్నారులు పడిపోయి అనేక ప్రమాదాలకు గురవుతున్న అధికారులు స్పందించకపోవడం భాదకరమైనదని పేర్కొన్నారు. అదేవిదంగా యశోదానగర్, సప్తగిరి నగర్ లో రోడ్డును తవ్వి 4 నెలలు పూర్తయిన పూడ్చలేదని దాని త్రాగు నీరు, మురునీరు కలిసి అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని తెలిపారు. ఈ కాలనీలలో అనేక చోట్ల డ్రైనేజీ లు పొంగి పొర్లుతున్నాయని తెలిపారు. అనంతరం మున్సిపల్ డిఈ వెంకట ప్రసాద్ అక్కడికి చేరుకొని రేపు ఖచ్చితంగా పని ప్రారంభిస్తామని తెలియజేయడం తో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం స్థానిక నాయకులు మల్లికార్జున రావు, మోహనరావు,జయంతి, లోకేష్,యూసుఫ్, తంజావురు మురళి, చరణ్, స్థానిక యువకులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి..

**మేయర్ ఎస్ అముద**



(చిత్తూరు,జూన్30 మనం న్యూస్) : పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి మేయర్ ఎస్ అముద చెప్పారు. చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రజారోగ్య విభాగంలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చెందిన నలుగురు పారిశుధ్య కార్మికులకు సన్మాన కార్యక్రమం సోమవారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నగర పారిశుద్ధ్య నిర్వహణలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమన్నారు. పదవీ విరమణ తర్వాత సంతోషంగా, ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చెందిన యం.గంగరాజు, పి.యశోదమ్మ, యు.సుజాత, కె.విజయమ్మలను పూలమాల, శాలువలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా పి. లోకేష్, ఏఐటీయూసీ నాయకులు నాగరాజ్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించొద్దు..

**సమ్మెలోని కార్మికులతో కమిషనర్ పి నరసింహ ప్రసాద్.**



(చిత్తూరు,జూన్30,మనం న్యూస్) : ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని, ప్రజల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరించరాదని నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ నగరపాలక ఇంజనీరింగ్ విభాగం ఔట్సోర్సింగ్, కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు, సభ్యులకు స్పష్టం చేశారు. గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న ఇంజనీరింగ్ విభాగం కార్మికులతో సోమవారం కమిషనర్ ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. ప్రజల హక్కులకు భంగం కలిగించే అధికారం ఎవరికీ లేదని.. ప్రాథమిక అవసరాలైన నీటి సరఫరా, వీధి దీపాలు వంటి సౌకర్యాలను నిలుపుదల చేసే చర్యలను తీవ్రంగా పరిగణిస్తామన్నారు. చట్టపరంగా చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు అసౌకర%%

## జడ్పీ ఆఫీసులో అటెండా పనిచేస్తున్న కుమారికి పదవీ విరమణ సందర్భంగా జెడ్పిసిఓ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

**చేసిన సేవలు గుర్తించి జడ్పీ చైర్మన్( వాసు) గోవిందప్ప. కుమారికి సన్మానం**




బంగారుపాళ్యం. చిత్తూరు.జూన్ 30 మనం న్యూస్. చిత్తూరు జిల్లా పరిషత్ ఆఫీసులో పనిచేస్తూ పదవి విరమణ చేసిన సందర్భంగా చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్. గోవిందప్ప. ( వాసు) జడ్పీ చైర్మన్ సిబ్బంది సోమవారం అటెండర్ కుమారికి ఘనముగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుమారికి జడ్పీ చైర్మన్. జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు. పూల పక్కి. దుస్తులతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. దీర్ఘకాలంలో జిల్లా పరిషత్ లో పనిచేసినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. గతంలో కూడా బంగారం పాలెం మండలంలో ఎంపీడీవో ఆఫీసులో పనిచేసిన అనంతరం చిత్తూరు జడ్పీ ఆఫీస్ లో కూడా పనిచేసే పదవి విరమణ పొందిన సందర్భంగా ఆమెకు సన్మానం నిర్వహించారు

## నెరవేరిన దశాబ్దాల దారి సమస్య

**పనులు చేపట్టాలని సూచించిన మండల తెదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి**



చౌడేపల్లి జూన్ 30 మనం న్యూస్: దశాబ్దాల తరబడి ఉన్న భక్తుల దారి సమస్య మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి చొరవతో తీరింది చౌడేపల్లి మండలం చారాల పంచాయతీ జంగాలపల్లికి సమీపంలోని యోగ మల్లేశ్వర స్వామి ఆలయానికి దారి సమస్య ఉంది దాదాపు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న స్వామి ఆలయానికి వెళ్లేందుకు భక్తులు ఇబ్బందులు పడుతున్నారు ఈ మేరకు పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి దృష్టికి చౌడేపల్లి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించారు దారితోపాటు ఆలయం వద్ద నీటి కోసం బోర్ డ్రిల్లింగ్ చేసే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆయన వివరించారు ఈ మేరకు అధికారులకు పనులు చేపట్టాలని ఆదేశించారు దీంతో దశాబ్దాల తరబడి ఉన్న సమస్యలు పరిష్కరించబడ్డాయని భక్తులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీధర్ రాజు సుబ్రహ్మణ్యం రాజు భోయకొండ సుబ్బు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సింగిల్ విండో చైర్మన్ గా సునీల్ కుమార్ రెడ్డి



మనం న్యూస్ సదుం జూన్ 30 :చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం టీడీపీ పార్టీ తరుపన సదుం మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడిగా 79 ఏ చింతమకులపల్లికి చెందిన సునీల్ కుమార్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించినట్లు సోమవారం ఈ మేరకు ఆయన తెలియజేశారు. ఆయన తెలుగుదేశం పార్టీ నుంచి క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తున్నారు. గతంలో వాటర్ షెడ్ చైర్మన్గా పనిచేశారు. ప్రస్తుతం ఆయన సేవలను గుర్తించి తెలుగుదేశం పార్టీ అధిష్టానం పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి ఆశీస్సులతో ఆయనకు ఈ పదవి వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ రెడ్డి చల్లా రామచంద్ర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి నాకు భాద్యతను అప్పగించారు ప్రజలకు అందుబాటులో వుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు ఈసందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలుపరు

## నాటుసారా రహిత గ్రామాలకు సహకరించండి



మదనపల్లె, జూన్ 30,మనం న్యూస్: నియోజకవర్గంలోని నాలుగు గ్రామాలను నాటుసారా రహిత గ్రామాలుగా ఎక్సైజ్ అధికారులు ప్రకటించారు. ఆదివారం ఎక్సైజ్ సీఐ భీమలింగ ఆధ్వర్యంలో మదనపల్లె మండలంలోని మూడు గ్రామాలు, రామసముద్రం మండలంలోని ఒక గ్రామంలో గ్రామసభలు నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవోదయం -2 పథకం పై విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఆ గ్రామాల్లో ప్రజలు నాటుసారా జోలికి వెళ్లకుండా ఇతర జీవనాధారాలు కల్పించామన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి..

### పోలీసు అధికారులను ఆదేశించిన, జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు



రాయచోటి జూన్ 30:, మనం న్యూస్: జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" కార్యక్రమం నిర్వహించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ.వి.విద్యాసాగర్ నాయుడు జిల్లా ఎస్పి వి.విద్యాసాగర్ నాయుడు సోమవారం ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం, ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు.

## 5 ఎర్రచందనం దుంగలుతో పాటు

### ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్



చిన్నగొట్టిగల్లు జూన్ 30 మనం న్యూస్: చిట్టెలదిన్నె అటవీ ప్రాంతం లో ఫారెస్ట్ అధికారులు జరిపిన దాడుల్లో , తలకోన సెంట్రల్ బీట్ నందు ఐదు ఎర్రచందనం దుంగలు తో పాటు ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగినది అని ఫారెస్ట్ రేంజర్ వెంకటరమణ నాయక్ తెలిపారు. అరెస్ట్ అయిన వ్యక్తులు 1దాసరి దేశయ్య ఎస్ /ఓ రమేష్ పులిబోనుపల్లి నెరబైలు పంచాయతీ, ఎర్రావారిపాలెం మండలం, 2) భాగి నరేష్, ఎస్/ఓ బి.వెంకట్రామయ్య, వయసు: 27 సంవత్సరాలు, ఆర్/ఓ అరవవాండ్ల పల్లి గ్రామం, విఆర్ అగ్రాహరం పంచాయతీ , బోడేవాండ్లపల్లి పోస్ట్,ఎర్రావారిపాలెం మండలం , తిరుపతి జిల్లా. పట్టుబడిన ముద్దాయిలను తిరుపతి కోర్టుకి రిమాండ్ కు.పంపారు. వీరిలో పారిపోయిన వారు 1) కనలా రామ మోహన్ రెడ్డి ఎస్/ఓ కె.బాస్కర్ రెడ్డి, ఆర్ /ఓ పులిబోనుపల్లి గ్రామం,నెరబైలు పోస్ట్, ఎర్రవారిపాలెం మండలం , తిరుపతి జిల్లా. 2) బూసి సోమశేఖర్ రెడ్డి, ఎస్/ఓ బూసి సిద్దారెడి, ఆర్/ఓ పులిబోనూపల్లి గ్రామం, ఎర్రవారిపాలెం మండలం , తిరుపతి డిస్ట్రిక్ట్, 3) నీరుగుండ్ల సాయి ఎస్ /ఓ %అ%నాగరాజా, ఆర్/ఓ అవులయ్య గారిపల్లి గ్రామం, కురపర్తివారిపల్లి పోస్ట్, తిరుపతి జిల్లా. పారిపోయిన ముద్దాల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.ఈ దాడిలో జి ప్రదీప్ చాంద్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, . ఆర్ ఆర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, .అడ్డగుట్ట బేస్ క్యాంపు ప్రొటెక్షన్. తదితరులు పాల్గొన్నారు.

## శివయ్యను సన్నిధిలో జగన్నాథం గల్లా రాజశేఖర్ మిత్రబృందం



తిరుపతి జూన్ 30 మనం న్యూస్ : శ్రీకాళహస్తి శివాలయంలో తిరుపతి తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేలూరు జగన్నాథం మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త గల్లా రాజశేఖర్ నాయుడు మిత్ర బృందంతో శివపార్వతులను దర్శించుకొన్నారు. దక్షిణ కాశీగా పేరుందిన స్వర్ణముఖి నది తీర ప్రాంతమైన శ్రీకాళహస్తి ఆలయమును సోమవారం శివ పార్వతులను మా మిత్ర బృందంతో దర్శించుకోవడం మహదానందంగా ఉందని మా ఈ స్నేహం స్థిరకాలంగా ఉండాలని ఆ శివపార్వతులను కోరుకుంటున్నామని, ప్రతి ఒక్క రూ వృత్తి రీత్యా అలాగే వ్యాపార రీత్యా వారి వారి పనులలో తీరిక లేకుండుట వలన తరచూ కలవలేని పరిస్థితులలో శివపార్వతుల ఆశీస్సులతో నేడు అందరూ కలుసుకున్నామని చాలా ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

## కిసాన్ డ్రోన్ ను సద్వినియోగం చేసుకోండి



సుండుపల్లి జూన్ 30 మనం న్యూస్: జెడి శివ నారాయణ రైతులు కిసాన్ డ్రోన్ ను సద్వినియోగం చేసుకోవాలని జెడి శివ నారాయణ పేర్కొన్నారు సుండుపల్లి సచివాలయం మూడులో రైతు భరోసా కేంద్రంలో రైతులకు 80% సబ్సిడీ రాయితీతో కిసాన్ డ్రోన్ పరికరాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో పాటు వ్యవసాయానికి అవసరమయ్యే పరికరాలను అందజేస్తుందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు గణేష్ మిత్ర గ్రూపుకు కిసాన్ డ్రోన్ పరికరాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఏడీ శ్రీలత ఏవో మహబూబ్ బాషా కెనరా బ్యాంకు మేనేజర్ మస్తాన్ వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## కమిషనర్ తహసిల్దార్ కు కార్మికులు సమ్మె నోటీసు



రాజంపేట జూన్ 30 మనం న్యూస్: కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం జూలై నెల 9వ తేదీన నిర్వహించే దేశవ్యాప్త కార్మికుల సమ్మెకు కార్మికుల అందరం హాజరవుతున్నామని ఆరోజు కార్మికులు ఎవరు కూడా విధులకు హాజరు కారని తెలియజేస్తూ ఈరోజు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సి రవికుమార్ ఆధ్వర్యంలో కార్మికులు రాజంపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులకు తహసిల్దార్ పీరు మున్నిలకు సమ్మె నోటీసులు అందజేశారు కార్మికుల అందరికీ కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలని లేబర్ కోడ్ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ సమ్మె చేస్తున్నామని సమ్మె నోటీసులో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేల్ రవికుమార్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమణ లక్ష్మీదేవి ప్రసాద్ విఆర్ఏ సంఘం నాయకులు శంకర్ సుబ్రమణ్యం రమణయ్య భాష తదితరులు పాల్గొన్నారు

## మనిషి ఆరోగ్యానికి రక్షణ కవచం డాక్టర్లు



కురబలకోట, జూన్ 30, మనం న్యూస్: మనిషి ఆరోగ్యానికి రక్షణ కవచంగా డాక్టర్లు నిలుస్తున్నారు. డాక్టర్లు లేని సమాజాన్ని ఊహించలేము. వారి సేవలకు కృతజ్ఞత చెప్పక తప్పదు. డాక్టర్లు నిజమైన హీరోలు.. ప్రపంచాన్ని వణికించిన కరోనా సమయంలో సినీ హీరోలు, నాయకులు, ప్రభుత్వాధినేతలు, ప్రజాప్రతినిధులు వణికిపోయారు. ఒక్క డాక్టర్లు మాత్రం ధైర్యంగా ముందుకు వచ్చి పోరాడారు. ప్రాణాలను సైతం పణంగా పెట్టి వైద్య సేవలతో లక్షలాది మంది ప్రాణాలు రక్షించారు. కరోనాను తరిమికొట్టారు. డాక్టర్స్ డే సందర్భంగా వారి సేవలు మరుపురానివి.. మరువలేనివి వారికి శుభాకాంక్షలు

## రమేష్ మృతదేహానికి నివాళి అర్పించిన నియోజకవర్గం వైద్య విభాగం అధ్యక్షులు కోలార్ ప్రకాష్



వెదురు కుప్పం మనం న్యూస్ జూన్ 30: వెదురుకుప్పం మండలం తిరుమల పల్లి పంచాయతీ పోరకపల్లి గ్రామం నందు మొన్నటి దినమున ఎస్ఆర్ పురం మండలం పిల్లారి కుప్పందగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన రమేష్ భౌతికయనికి పూలమాలవేసి నివాళి అర్పిస్తున్న గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైద్య విభాగం అధ్యక్షులు కె.వి డాక్టర్ ప్రకాష్ ఆ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ప్రకాష్ వెంట సాక్షి విలేఖరి రాజేంద్ర, కోలార్ రాజేష్, కావాలి సురేష్, కావలి మునేంద్ర, శ్రీకాంత్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## అర్జునుడు మచ్చ యంత్రం చేదనం



శ్రీకాళహస్తి జూన్ 30 మనం న్యూస్: మహాభారతంలోని అద్భుత ఘటాలకు వేదిక నిలుస్తున్నది శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజు స్వామి తిరునాళ్లు 13వ రోజు పాటు జరిగే ఈ ఉత్సవాలలో రోజు ఒక వేషధారణలో పురవీధులలో ఊరేగుతూ ద్రౌపతి సమేత ధర్మరాజులు భీముడు అర్జునుడు నకుల సహదేవులు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు నాలుగో రోజు అయిన సోమవారం అర్జునుడు మచ్చ యంత్రం చేతనా ఘటాని అద్భుతంగా ఆలయం నిర్వహించారు దృశ్యాన్ని పట్టణవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మద్యం మత్తులో ఇద్దరు యువకులు మృతి



తిరుచానూరు, జూన్ 30 (మనం న్యూస్) వరుసకు అన్నదమ్ములైన ఇద్దరు సరదాగా కారులో కూర్చుని ఏసీ వేసుకుని మద్యం సేవిస్తూ నిద్రలోకి జారుకున్నారు. కారులో పెట్రోల్ అయిపోవడంతో ఇంజన్ ఆగిపోయింది. కారు డోర్లు లాక్ చేసి ఉండడంతో ఊపిరాడక మృతి చెందారు. ఈ విషాద సంఘటన సోమవారం వేకువజామున తిరుచానూరులో చోటుచేసుకుంది. సిఐ సునీల్ కుమార్ కథనం మేరకు ... తిరుచానూరు పంచాయతీ రంగనాథం వీధికి చెందిన దిలీప్ (25), వినయ్ఏవినాయక (20) వరసకు అన్నదమ్ములు. దిలీప్ గ్యాస్ డెలివరీ బాయ్ గా పని చేస్తుండగా, వినయ్ఏవినాయక టిటిడిలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి తన ఇంటి వద్ద దిలీప్ తన తమ్ముడు వినయ్ తో కలిసి కార్ లో మద్యం సేవించి మత్తులోకి జారుకున్నారు. తర్వాత కారులో పెట్రోల్ అయిపోయి ఏసీ ఆగిపోవడంతో ఊపిరాడక ఇద్దరు యువకులు మృతి చెందారు. సోమవారం ఉదయం దిలీప్ భార్య, కుటుంబీకులు కారు వద్దకు వచ్చి చూడగా అన్నదమ్ములు ఇద్దరు విగత జీవులుగా పడి ఉండడాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే తిరుచానూరు సిఐ సునీల్ కుమార్, ఎస్సై సాయినాథ్ చౌదరి తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రుయాకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విజేతకు అభినందనలు తెలిపిన కలెక్టర్, జెసి



తిరుపతి కలెక్టరేట్, జూన్ 30 (మనం న్యూస్) ఈ నెల జూన్ 15 నుండి 20 వరకు సింగపూర్ లో జరిగిన ఆసియా కప్ స్టేజి -2 ఆర్చరీలో పాల్గొని టీమ్ సిల్వర్ మెడల్ సాధించిన తిరుపతి జిల్లా, నాయుడుపేట వాస్తవ్యుడు అయిన తిరుమూరు గణేష్ మని రత్నంను సోమవారం జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ పుష్ప గుచ్చం అందజేసి శాలువ కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. ఇంకా మరిన్ని విజయాలు తెచ్చి తిరుపతి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ లో మాస్టర్ ధనుష్ కు డాక్టరేట్ అందించిన వాషింగ్టన్ డిజిటల్ యూనివర్సిటీ



శ్రీకాళహస్తి జూన్ 30 మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్నంలోని ముత్యాలమ్మ గుడి వీధిలో ఉన్న కెన్ షేటో రియో కరాటే ఇన్స్టిట్యూట్ మాస్టర్ ధనుష్ కు వాషింగ్టన్ డిజిటల్ యూనివర్సిటీ వారు 21 సంవత్సరాలు సాధనకు ఫలితంగా ఈరోజు డాక్టరేట్ సర్టిఫికెట్ను ప్రకటించారు. ఈ సందర్భంగా వారి విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఆయనకు చిరు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా డాక్టర్ ధనుష్ మాట్లాడుతూ.... 21 సంవత్సరాల మార్షల్ ఆర్ట్స్ సాధనకు ఫలితం ఈరోజున స్పోర్ట్స్ కోటాలో డాక్టరేట్ సర్టిఫికెట్ ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది, దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, అలాగే నాకు శుభాకాంక్షలు తెలిపిన మా విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. దీని తర్వాత మార్షల్ ఆర్ట్స్ లో ఎన్నో విజయాలు సాధించి, మన దేశానికి మంచి పేరు తెస్తానని తెలిపారు.

## ఆంధ్ర ప్రదేశ్ వైద్య మండలి రెండు రోజుల రిజిస్ట్రేషన్ సక్సెస్




తిరుపతి జూన్ 30 మనం న్యూస్ : తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి రిజిస్ట్రేషన్ ఆదివారం రాత్రి 9 గంటలకు వరకు ఈ ప్రక్రియ దిగ్విజయంగా కొనసాగిందని, తిరుపతి పరిసరాల ప్రాంతాల డాక్టర్లు విరివిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అని ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి చైర్మన్ డాక్టర్ దగ్గు మాటి శ్రీహరి రావు ఈ సందర్భంగా తెలిపారు. మొత్తం డాక్టర్లు 650 మంది రిజిస్ట్రేషన్, రీ -రిజిస్ట్రేషన్, ఎన్ ఓ సి లు, మరియు నూతన రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. వయోవృద్ధుల డాక్టర్లు ఈ ప్రక్రియ చాలా బాగుందని, ఈ ప్రక్రియను మరల ఎస్ వి వైద్య కళాశాలలోనే కొనసాగించాలని డాక్టర్ శ్రీహరి రావు ని కోరినారు. ఆయన సానుకూలం గా స్పందిస్తూ త్వరలో మరల డిసెంబర్ నెలలో కానీ జనవరిలో గాని రెండవ రౌండ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవి ప్రభు, సామాజిక వైద్య విభాగ అధిపతి డాక్టర్ ఎస్. సునీత, ఐ.ఎం.ఏ డాక్టర్లు,డాక్టర్ వాసుదేవ నాయుడు, డాక్టర్ జనార్ధన్, డాక్టర్ యుగంధర్, డాక్టర్ హరికృష్ణ, విజయవాడ ఏపీఎంసీ సిబ్బంది, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్వో వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ.ఎస్.ఆర్టీసీకి కొత్తపల్లి గణేష్ సేవలు మరువలేనిది

### 39 సంవత్సరాలలో మచ్చలేని మనిషిగా ఎదిగిన ఏపీఎస్ఆర్టీసీ ట్రావెలింగ్ టికెట్ చెకింగ్ ఇన్స్పెక్టర్ కొత్తపల్లి గణేష్...




(ఎస్ఆర్ పురం జూన్ 30 మనం న్యూస్)...తన 39 సంవత్సరాల లో మచ్చలేని మనిషిగా ఎదిగి ఏపీఎస్ఆర్టీసీ కి గౌరవం తెచ్చిన వ్యక్తి ట్రావెలింగ్ టికెట్ చెకింగ్ ఇన్స్పెక్టర్ కొత్తపల్లి గణేష్. సోమవారం చిత్తూరు ఏపీఎస్ ఆర్టీసీ కార్యాలయంలో కొత్తపల్లి గణేష్ , సమరపురి ఇరువురు పదవి విరమణ చేశారు. గణేష్ సబిత దంపతులను ఏపీఎస్ఆర్టీసీ అధికారులు బంధువులు స్నేహితులు సాలువ కప్పి పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానం చేశారు..ఆయన ఏపీఎస్ఆర్టీసీకి చేసిన సేవ లను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా చిత్తూరు డిపో స్క్వాడ్ ఇంచార్జ్ వసంతరావు మాట్లాడుతూ..1987లో పుత్తూరు డిపోలో కండక్టర్ గా 26 సంవత్సరాలు సేవలందించి 2013లో పదివోన్నతపై అసిస్టెంట్ డిపో క్లర్కుగా ఐదు సంవత్సరాలు పనిచేసి 2018లో ట్రావెలింగ్ టికెట్ చెకింగ్ ఇన్స్పెక్టర్ గా ఏడు సంవత్సరాలు కాలంలో అతను చేసిన సేవలను గుర్తించి పలుమార్లు రివార్డులు అవార్డులు అందుకున్నారు. గణేష్ తన 39 సంవత్సరం సర్వీసులో ఆర్టీసీలో ఎన్నో సేవలు చేశాడు మంచి వ్యక్తిగా బాధ్యతగల ఉద్యోగిగా పేరు తెచ్చుకున్నాడు ఇలాంటి వ్యక్తి మన అందరిలో ఉండి పదవి విరమణ చేసి మిగిలిన విశ్రాంతి సమయాన్ని సంతోషంగా గడపాలని ఆయన ను సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసన్ , తిరుమలయ్య ,ప్రభాకర్, కుమార్ , శ్రీనివాసులు , ఉదయ ప్రకాష్, అంకిత, వినయ్, లత, కృపావతి తదితరులు పాల్గొన్నారు..

## మోడల్ స్కూల్ విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

రామచంద్రాపురం:మండలంలోని నిలువురాళ్ళ కమ్మపల్లి లోని ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు విద్యాసామగ్రిని గ్రామానికి చెందిన నెత్తకుప్పం జమునమ్మ, ప్రశాంత్ వితరణగా అందజేశారు. సోమవారం 6000 రూపాయలు విలువచేసే నోట్బుక్కు, పెన్సిల్లు, పెన్నులు, జామెంట్రీ బాక్సు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య కోసం అందించే ప్రతి పైసా భావితరాల అభివృద్ధి కోసం పనికి వస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలు పట్టుదలతో కష్టపడి చదివి ఉన్నత ప్రమాణాలతో విద్యనభ్యసించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు ఐదు కుర్చీలను ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు హనుమంతు నాయుడు, ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.సుబ్రహ్మణ్యం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రధానోపాధ్యాయులు హేమంత్ కుమార్,ఉపాధ్యాయురాలు పరమేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులుపాల్గొన్నారు.

# క్రీడా వికాస కేంద్రం నిర్మాణ పనులు పునఃప్రారంభం





**శంకుస్థాపన చేసిన శాప్ ఛైర్మన్ రవినాయుడు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

చంద్రగిరి: చంద్రగిరిలోని బాలుర పాఠశాల ప్రాంగణంలో గత వైసీపీ నిర్లక్ష్యం కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయిన క్రీడావికాస కేంద్రం నిర్మాణ పనులకు శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యే పులివర్తి నాని శ్రీకారం చుట్టారు. రూ.1.53కోట్లతో క్రీడావికాస కేంద్రం పునఃప్రారంభం పనులకు సోమవారం వారిరువురూ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలవైపు మొగ్గు చూపేలా ప్రోత్సాహకాలు కల్పిస్తుందన్నారు. గత వైసీపీ పాలకుల స్వార్థ రాజకీయాల వల్ల క్రీడా వికాస కేంద్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ లో క్రీడలను ప్రోత్సహిస్తుంది చంద్రబాబు ఒక్కరేనని, దేశంలోనే ది బెస్ట్ స్పోర్ట్స్ పాలసీని ప్రకటించడంతోపాటు 3%ఉద్యోగ రిజర్వేషన్లతో ఎటువంటి రాత పరీక్షలు లేకుండా క్రీడాకారులకు ఉద్యోగాలు ఇచ్చే అవకాశం కల్పించిన వ్యక్తి సీఎం చంద్రబాబు అన్నారు.అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రగిరి నియోజకవర్గాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. దానిలో భాగంగా నేడు క్రీడా వికాస కేంద్రం పనులను పునఃప్రారంభించామన్నారు. కూటమి ప్రభుత్వంలో సంవత్సర కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా 937 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, చంద్రబాబు నాయుడు ఆలోచనా విధానానికి అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నామన్నారు. గత వైసీపీ పాలకులు సకాలంలో గుత్తేదారుడుకి మంజూరు అయిన బిల్లులు చెల్లించడంలో అలసత్వం వహించడంతో క్రీడా వికాస్ కేంద్రం సగంలో నిలిచిపోయిందన్నారు. ఎలక్షన్ సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చామని, అధికారం చేపట్టిన తరువాత క్రీడా వికాస కేంద్రాన్ని పరిశీలించడంతోపాటు పనులను పునఃప్రారంభించామన్నారు.నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేయాలని గుత్తేదారుడిని ఆదేశించామన్నారు.ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ ఇ.రజనీ, డీఎస్డీఓ శశిధర్, అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముస్లిం సిఎంగా వున్నా ముస్లింలకు ఇంతా సాయం చేసే వారు కాదేమో..



మదనపల్లె, జూన్ 30,మనం న్యూస్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముస్లిం మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇస్తే... తండ్రికి తగ్గ తనయుడుగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముస్లింలకు రాజకీయంగా డిప్యూటీ సిఎం, కార్పొరేషన్ ఛైర్మన్లు, మున్సిపల్ చైర్మన్, డిప్యూటీ చైర్మన్, మండల పరిషత్ సర్పంచ్ ఇలా అన్నింటా పెద్దపీట వేసిన ఘనత దక్కించుకున్నారు..వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీల సదస్సులో మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ....

ముస్లిం వ్యక్తి సిఎంగా వున్నా ముస్లింలకు ఇంతా సాయం చేసే వారు కాదేమో అంత కంటే ఎక్కవే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేశారని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తనయుడుగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఏ నాయకుడు చేయని విధంగా ముస్లింలకు అండగా నిలిచారని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జరిగిన రాష్ట్ర స్థాయి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లింల సమావేశంలో నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ డిప్యూటీ సిఎం అంజాద్ బాషా, సీనియర్ ముస్లిం నాయకులు హాజరైనారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ దేశంలో ముస్లింల కోసం ఏ రాజకీయ పార్టీ, ఏ నాయకుడు చేయని విధంగా అన్ని విధాల అండగా నిలచిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని కితాబునిచ్చారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లింలకు అన్ని రంగాలలో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించి ముస్లింల అభివృద్ధికి దోహదం చేశాడని వెల్లడించారు. తండ్రికి తగిన తనయుడుగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి వున్న ఐదు సంవత్సరాలలో ముస్లింలకు అన్నింటా అండగా నిలవడం జరిగిందన్నారు. డిప్యూటీ సిఎం పదవీ ముస్లింలకు కేటాయించడమే కాకుండా మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మండల పరిషత్ అధ్యక్షులు, సర్పంచ్ పదవులు ఇవ్వడం జరిగిందని వివరించారు. మరోవైపు ముస్లిం పవిత్రమైన హజ్ యాత్రకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలియజేశారు. ముస్లింలకు ఆర్థికంగా ఆదుకోవడాని రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. ముస్లింలు ఐక్యతగా మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలచి జగన్మోహన్ రెడ్డి ని మరొకసారి ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సజ్జల రామకృష్ణా రెడ్డి, అప్పిరెడ్డి, ఖాదర్ బాషా, అంజాఇ బాషా, ఇక్బాల్ సాహెబ్, ఎమ్మెల్సీ గౌసుల్ ఆజం, రుహుల్లా, హబీబుల్లా, కరీముల్లా, హరున్ బాషా, యూనస్ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# చంద్రగిరి పట్టణంలో అభివృద్ధి దిశగా మరో ముందడుగు...





**వైసీపీ హయాంలో నిర్లక్ష్యం, కూటమి పాలనలో స్పందన**

**క్రీడా వికాస్ కేంద్రానికి(ఇండోర్ స్టేడియం)1.53 కోట్ల నిధులు మంజూరు...**

**పునః నిర్మాణానికి భూమిపూజతో నేడు ప్రారంభం...**

**ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధే లక్ష్యంగా పనిచేయడమే నిజమైన అభివృద్ధి...**

**ఏడాది కాలంలో చంద్రగిరి నియోజకవర్గంలో 937 అభివృద్ధి పనులను పూర్తి...**

**జూలై 2వ తేదీ నుంచి అభివృద్ధి పనులను ఇంటింటికి వెళ్లి కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించడం జరుగుతుంది...**

చంద్రగిరి జూన్ 30 మనం న్యూస్ : ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తన లక్ష్యమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. చంద్రగిరి మండలంలోని బాలుర ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇండోర్ స్టేడియం పునఃనిర్మాణ భూమిపూజ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పులివర్తి నానికి శాప్ చైర్మన్ రవి నాయుడు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. శాప్ బోర్డు సభ్యురాలు రజనీ, ప్రధానోపాధ్యాయులు, అధికారులు, కూటమి నాయకులు తదితరులు ఘన స్వాగతం పలికారు. ఎన్సీసీ విద్యార్థులు ఎమ్మెల్యే కు సెల్యూట్ చేస్తూ మార్చ్ డ్రిల్‌తో గౌరవంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పేరుపేరునా పలకరిస్తూ ముందుకు సాగారు. ముందుగా శ్రీ మహాగణపతి శ్లోకంతో సభను ప్రారంభించారు. సభా ప్రాంగణానికి చేరుకున్న అతిధులు ఒక్కొక్కరుగా సభను ఉద్దేశించి ప్రసంగించారు.

శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ 2014-19 లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతి నియోజకవర్గానికి క్రీడా వికాస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే సంకల్పంతో చంద్రగిరి పట్టణం బాలుర కళాశాలలో క్రీడా వికాస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేను శాప్ చైర్మన్ అయిన వెంటనే నాని అన్న చంద్రగిరిలోని క్రీడా వికాస్ కేంద్రాన్ని పునః నిర్మాణానికి సహకరించాలని తెలిపారు. నాని అన్న పట్టుదల వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఈ స్టేడియం పునర్నిర్మాణానికి రూ.1.53 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సభను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పేరుపేరునా నమస్కారాలు తెలియజేశారు. నా విజయంలో భాగస్వాములైన టీచర్లు, పీఈటీ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

2014- 19 సంవత్సరములో మా పెద్దాయన చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు క్రీడా వికాస్ కేంద్రాన్ని మొదటిసారి ప్రారంభించినట్లు గుర్తు చేశారు. అయితే గత పదేళ్ల వైసీపీ పాలనలో ఇది శిథిలావస్థకు చేరుకుందని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి నోచుకోని ఈ స్టేడియం, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు మంజూరు చేసి పునరుద్ధరిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిధులు మూడు నెలల ముందే మంజూరైనప్పటికీ, నాణ్యతతో, వేగంగా పనులు చేసే కాంట్రాక్టర్ కోసం ఆలస్యం అయిందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఒకే ఏడాదిలో 937 అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. "అభివృద్ధి అనేది చెట్ల కింద బెంచీలు వేయటం, రోడ్ల పక్కన బోర్డులు పెట్టడం, సొంత కంపెనీలకు రోడ్లు వేయడం, సొంత మనుషులకు పట్టాలు ఇవ్వడం అభివృద్ధి కాదు. నిజమైన అభివృద్ధి అనేది ప్రజల జీవితాలను మెరుగుపరిచే విధంగా ఉండాలి" అని ఎమ్మెల్యే చెప్పారు. జూలై 2వ తేదీ నుంచి "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం ప్రారంభం కానున్నది. ఇందులో భాగంగా ఇంటింటికీ వచ్చి అభివృద్ధి పనులపై ప్రజలకు పాంప్లెట్స్ ద్వారా వివరాలు తెలియజేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమస్యలను కిందిస్థాయి నుంచే గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలసి పని చేయాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే నాని, బెదిరింపు రాజకీయాలకు ఆస్కారం లేకుండా చూడాలని సూచించారు. మా పెద్దాయన చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూచనల మేరకు అధికారులతో సమన్వయం, ప్రజల సమస్యలపై స్పందనకు ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రసంగం అనంతరం అధికారులు నాయకులతో కలిసి క్రీడా వికాస్ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, కాంట్రాక్టర్‌ను తక్షణమే పనులు ప్రారంభించి నాణ్యతతో పూర్తిచేయాలని ఆదేశించారు.

ఈ అభివృద్ధి కార్యక్రమానికి ఉపాధ్యాయులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు ఇతరులు పాల్గొన్నారు.

## వెంకటంపేట పంచాయతీలో దీర్ఘకాలికంగా డ్రైనేజ్ సమస్య

**పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని**



చంద్రగిరి జూన్ 30 మనం న్యూస్ :చంద్రగిరి మండల సర్వసభ సమావేశంలో వెంకటంపేట పంచాయతీలోని డ్రైనేజ్ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన స్థానిక సర్పంచ్ వెంకటయ్య.స్పందించిన ఎమ్మెల్యే పులివర్తి నాని సర్వసభ్య సమావేశం ముగిసిన వెంటనే వెంకటంపేటకు వెళ్లి డ్రైనేజీ సమస్యను పరిశీలించారు.సోమవారం మండల స్థాయి అధికారులు నాయకులు తో కలసి పంచాయతీలోని డ్రైనేజ్ సమస్యను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని డ్రైనేజ్ సమస్యను త్వరగా పరిష్కరించాలని అధికారులు ను ఆదేశించారు.వెంకటంపేట పంచాయతీలో నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన స్థానికులు. త్వరితగతిన నీటి సరఫరా పైప్ లైన్లను ఏర్పాటు చేస్తామని ప్రజలకు తెలిపిన ఎమ్మెల్యే నాని.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బలిజ కమ్యూనిటీ భవనంకు ప్రభుత్వ నిధులు మంజూరు చేయండి

**బలిజ నాయకులు**

కుప్పం జూన్ 30 మనం న్యూస్:కుప్పం నియోజకవర్గ సంబంధించి సీఎం చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనలో భాగంగా కలెక్టర్ గారిని కలిసి బలిజ కమ్యూనిటీ భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని బలిజ నాయకులు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కడా సలహాదారు సుగుణమ్మ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్ మరియు తిరుపతిగంగమ్మ మాజీ డైరెక్టర్ మంజునాథ్ తదితరులు బలిజ నాయకులు పాల్గొన్నారు

## ప్రజల ఆరోగ్య నిమ్మితమై టాటా గ్రూప్ ఏర్పాటుచేసిన డిజిటల్ సర్వ్ సిస్టంను యొక్క పనితీరును పరిశీలిస్తున్న

**స్టేట్ కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వీర పాండ్యన్**



రామకుప్పం జూన్30 మనం న్యూస్: చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి, కుప్పం నియోజకవర్గం నందు ప్రత్యేకంగా ప్రజల ఆరోగ్య నిమిత్తమై టాటా గ్రూప్ ఏర్పాటు చేసిన డిజిటల్ నర్వ్ సిస్టం యొక్క పనితీరును స్టేట్ కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వీరపాండ్యన్ మంగళవారం కుప్పం నియోజకవర్గం లోని విజాలాపురం పిహెచ్సి నందు డిజిటల్ సర్వ్ సిస్టం యొక్క పనితీరును విపులంగా పరిశీలించారు. దీని ద్వారా ప్రజలకు ఏ విధంగా వైద్య సౌకర్యాలు క్వాలిటీగా అందుతాయి అనేదానిపై ప్రత్యక్షంగా పరిశీలించారు. కావున ప్రజలందరూ అభ ఐడి క్రియేట్ చేసుకుని ఈ క్వాలిటీ ఆరోగ్య సేవలను ఉచితంగా పొందవలెనని తెలిపారు. దీని ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు బిపి ,షుగర్ ,గుండెజబ్బులు, క్యాన్సర్లు ,థైరాయిడ్ లాంటివి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ దేవి, డీయెన్సీ ఐటీ మేనేజర్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ పద్మాంజలి, స్థానిక డాక్టర్ పూజిత తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కుప్పం ఇన్చార్జిగా తులసీ నాథ్



కుప్పం జూన్30 మనం న్యూస్: భారతీయ జనతా పార్టీ కుప్పం నియోజకవర్గ ఇన్చార్జిగా బిజెపి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎస్ తులసీనాథ్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గంలో బిజెపి పార్టీ సంస్థాగత వ్యవహారాలు, కార్యక్రమాలు నిర్వహణ బాధ్యతలను తులసీ నాథ్ కు అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు. కూటమి ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలకు బిజెపి ప్రతినిధిగా తులసి నాథ్ ఆహ్వానించాలని పేర్కొన్నారు.

## కొనసాగుతున్న స్విమ్స్ కార్మికుల ఆందోళన....

**రేపటి నుంచి గంటపాటు విధుల బహిష్కరణ...**

**నేడు ఆసుపత్రి ఎదుట భారీ ప్రదర్శన**

తిరుపతి జూన్ 30 మనం న్యూస్ : స్విమ్స్ ఆసుపత్రిలోని కార్మికులు చేపట్టిన ఆందోళన రోజురోజుకు తీవ్రతరమవుతున్నది. మంగళవారం నాటి ఉదయం నుంచి ప్రతిరోజు గంటపాటు విధులను బహిష్కరించి నిరసన తెలియజేస్తామని స్విమ్స్ ఉద్యోగ కార్మిక సంఘాల యూనియన్ (సిఐటియు) ప్రకటించింది. స్విమ్స్ యాజమాన్యం చేసిన విజ్ఞప్తి మేరకు తమ యూనియన్ నేటి నుంచి తలపెట్టిన సమ్మె కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకున్నామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ప్రకటించారు. టీటీడీ ఈవో శ్యామల రావు అమెరికాలో ఉన్నందున ఆయన వచ్చేవరకు మూడు రోజులు పాటు తమకు సమయం ఇవ్వాలని యూనియన్ కు ఆసుపత్రి యాజమాన్యం చేసిన విజ్ఞప్తి దరిమిలా కార్మికులు కొంత సమయం ఇవ్వాలని సర్వసభ్య సమావేశంలో అంగీకరించారని మురళి తెలిపారు. మంగళవారం నాటి నుంచి తమ సమస్యల పరిష్కారం కై కార్మికులు గంట పాటు విధులను బహిష్కరించి నిరసనలో పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం జిల్లా నేతలు టి. సుబ్రహ్మణ్యం, మాధవ్, వేణుగోపాల్, బుజ్జి లతోపాటు యూనియన్ నేతలు రవి, సూరి, మారిముత్తు, గోపి, వేలు, జయమ్మ, కుమారి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత పై మహిళా సర్పంచ్ లకు శిక్షణా తరగతులు ప్రారంభం.



కలికిరి జూన్ 30 మనం న్యూస్ : కలికిరి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడివో భానుమూర్తి రావు, డిప్యూటీ ఎంపిడివో మొహమ్మద్ రియాజుద్దిన్ ఆధ్వర్యంలో పీలేరు నియోజకవర్గంలోని ఐదు మండలాల మహిళ సర్పంచ్ లకు మూడు రోజుల శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మొదటి రోజు మహిళల నాయకత్వంలో మార్పు, స్థానిక స్వపరిపాలన లో సాధికారత లింగత్వం, పితృస్వామ్యం పై అవగాహన కల్పించారు. లింగ ఆధారిత విభజన 73 వ రాజ్యాంగ సవరణ స్థానిక పాలనలో మహిళలకు అవకాశాలు తదితర అంశాలపై ట్రైనింగ్ రిసోర్సెస్ పర్సన్స్ గా గుర్రంకొండ మండల డిప్యూటీ ఎంపిడివో బ్రంహానంద రెడ్డి, కురబల కోట మండలం నుండి పంచాయతీ సెక్రెటరీ శేషగిరరావు మహిళ సర్పంచులు కు శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా ట్రైనింగ్ సెంటర్ నుంచి మధుసూదన్ శిక్షణా తరగతులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అడ్మినిస్ట్రేషన్ అధికారి సురేంద్ర బాబు, స్వచ్ఛ భారత్ మిషన్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ శంకర్, సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మొహమ్మద్ సయ్యద్, టైపిస్ట్ సుమియ తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంలో ట్రాఫిక్ క్రమబద్ధికరణలో భాగంగా కుప్పం పోలీస్ స్టేషన్ కు మోటర్ సైకిల్




కుప్పం జూన్30 మనం న్యూస్: కుప్పం పట్టణం సంబంధించిట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగాచిత్తూరు జిల్లా ఎస్పీ కుప్పం పోలీస్ స్టేషన్ కు మోటార్ సైకిల్ ను ఇవ్వడం చేయడం జరిగింది. దీని ద్వారా పట్టణంలోని రద్దీ ప్రదేశాలలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయడము మరియు ఎక్కడైనా మహిళల పట్ల ఏమైనా నేరాలు జరుగుతుంటే త్వరితగతిన అటెండ్ అవ్వడానికి డయల్ 112 మరియు 100 కాల్స్ త్వరితగతిన అటెండ్ అవ్వడానికి సులభతరంగా ఉంటుందని డి ఎస్పీ తెలిపారు